నేటి దినపత్రిక
సూర్య
www.suryaa.com
గురువారం 7, మార్చి, 2024




# మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి



**కూసుమంచి సూర్య మేజర్ న్యూస్.. :** తెలంగాణ రాష్ట్ర రెవిన్యూ గృహనిర్మాణ సమాచార శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి ఆదేశాల మేరకు, పాలేరు రిజర్వాయర్ లో నీరు అడుగంటటంతో ,కూసుమంచి మండల కేంద్రానికి రెండు, మూడు ,రోజులకు మాత్రమే సరిపడా నీరు ఉండటంతో మండల కేంద్ర ప్రజలకు ముందస్తుగా నీటి సమస్య తలెత్తకుండా, ఉండాలననే సదుద్దేశంతో

2లో..

వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో

## వినూత్న రీతిలో

# రైతు నేస్తం






**ఖమ్మం,(సూర్య బ్యూరో) :** బుధవారం హైద్రాబాదు నుండి రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫెరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు బట్టి విక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావులు రైతు నేస్తం కార్యక్రమం వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా రాష్ట్ర ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి మాట్లాడుతూ, రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు.

వివరాలు 2లో..

2లో..



## ఇంటర్మీడియట్ పరీక్షల నిర్వహణను ఆకస్మిక తనిఖీ చేసిన జిల్లా కలెక్టర్ విపి గౌతమ్

**ఖమ్మం (సూర్య బ్యూరో) :** ఇంటర్ మీడియట్ పరీక్షల నిర్వహణ సరళిని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ బుధవారం ఆకస్మిక తనిఖీ చేశారు. ఈ సందర్భంగా ఖమ్మం నగరం ఎన్ఎస్.పి ప్రభుత్వ ఉన్నత పాఠశాల ఇంటర్ పరీక్షా కేంద్రాన్ని కలెక్టర్ పరిశీలించారు. పరీక్ష కేంద్రంలో ఎంత మంది విద్యార్ధులను కేటాయించినది హాజరయిన విద్యార్ధులు వివరాలను తెలుసుకున్నారు. విద్యర్ధుల హాల్‌టికెట్‌తో పోల్చి చూశారు. వేసవి దృ'ష్టా త్రాగునీరు, విద్యుత్ నిరంతరాయంగా ఉండేలా చూడాలన్నారు. సిట్టింగ్ స్క్వాడ్, ఫ్లయింగ్ స్క్వాడ్ వివరాలు అడిగి తెలుసుకున్నారు. చీఫ్ సూపరింటెండెంట్ తో సహా ఇన్విజిలేటర్లు, పరీక్షా నిర్వహణ విధులకు కేటాయించిన ప్రతి ఒక్కరిని తనిఖీ చేసి, లోనికి అనుమతించాలని, సెల్ ఫోన్ ను అనుమతించకూడదని కలెక్టర్ భద్రాతా సిబ్బందిని ఆదేశించారు. ఎలాంటి లోటుపాట్లకు తావు లేకుండా పరీక్షలు సజావుగా జరిగేలా చూడాలని కలెక్టర్ అన్నారు. ఈ సందర్భంగా పరీక్ష కేంద్ర చీఫ్ సూపరింటెండెంట్ , అధికారులు తదితరులు ఉన్నారు.

## అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**బోనకల్, సూర్య (మేజర్ న్యూస్):** అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బోనకల్ పోలీసులు చాకచక్యంగా పట్టుకున్నారు. ఏపీ లోని ఎన్టీఆర్ జిల్లా నుండి తెలంగాణ రాష్ట్రంలోని బోనకల్ మీదుగా లారీలో అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని బోనకల్లు మండలంలోని రావినూతల గ్రామంలో బుధవారం స్థానిక పోలీసులు పట్టుకున్నారు.

## అగ్నికి ఆహుతైన జామాయిల్ తోట



**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్ :** పెనుబల్లి మండలంలో బుధవారం జరిగిన అగ్ని ప్రమాదంలో జమాయిల్ తోట దగ్ధం అయింది. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామ పరిధిలోని లంకపల్లి గ్రామానికి చెందిన దోసపాటి హరి కి చెందిన మూడు ఎకరాల జామాయిల్ తోట ప్రమాదవశాత్తు నిప్పు అంటుకొని పూర్తిగా అగ్నికి ఆహుతి అయింది. మూడు ఎకరాల జామాయిల్ తోట మూడు లక్షల రూపాయలు నష్టం వాటిల్లిందని గ్రామస్తులు అంచనా వేస్తున్నారు.

## రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ఆస్తులను ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాదనలు

జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



**ఖమ్మం,(సూర్య బ్యూరో) :** రాజీవ్ స్వగృహ జలజ టౌన్‌షిప్ ఆస్తులను ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాదనలు సమర్పించేందుకు చర్యలు చేపట్టడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ వి.పి.గౌతమ్ పేర్కొన్నారు. బుధవారం నూతన కలెక్టరేట్ సమావేశ మందిరంలో ఖమ్మం రూరల్ మండలం పోలేపల్లిలో గల జలజ టౌన్‌షిప్ (రాజీవ్ స్వగృహ) గృహసముదాయాల ఆస్తులను ధరలు నిర్ణయించడానికి

వివరాలు 2లో..

# వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం

మొదటి పేజీ తరువాయి

పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని ముఖ్యమంత్రి తెలిపారు. రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం



ఉపయోగపడుతుందని అన్నారు.రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ వి.పి. గౌతమ్ అన్నారు.రఘునాథపాలెం మండలం వి.వి.పాలెం రైతు వేదిక నుండి జిల్లా కలెక్టర్ వ్యవసాయ శాఖ అధికారులు, రైతులతో కలిసి పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిటకు అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ అన్నారు. రైతులు సాగు చేసే ప్రతి దశలో ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసాయ శాఖ అధికారి విజయనిర్మల, డి.సి.ఓ. వి. మురళీధర్ రావు, డి.పి.ఓ. హరికిషన్, ఎ.డి. ఫిషరీస్ ఆంజనేయ శర్మ, ఎల్.డి.ఎం. శ్రీనివాస్ రెడ్డి, వ్యవసాయ శాఖ ఏ.ఈ.ఓ లు, ఏ.ఓ.లు, సంబంధిత శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# మానవత్వం చాటుకున్న మంత్రి పొంగులేటి



మొదటి పేజీ తరువాయి

దానికి ప్రత్యామ్నాయంగా, స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ఇంటిగ్రేటెడ్ వసతి గృహము నందు ఉన్న బోర్ల ద్వారా గ్రామ పంచాయతీ కాంప్లెక్స్ వెనుక ఉన్న వాటర్ ట్యాంకు అలాగే స్థానిక జే వీ ఆర్ కాలేజీ పక్కన మంద వీరబాబు వ్యవసాయ బావి ద్వారా, డబల్ బెడ్ రూమ్ ఇళ్లకు ,అలాగే నేలకొండపల్లి రోడ్డులో గల ఆర్ ఓ వాటర్ ప్లాంట్ బోరు ద్వారా, తహసిల్దార్ కార్యాలయంలో గల వాటర్ ట్యాంకు కు అలాగే, శివాలయం రోడ్డులో గల వాటర్ ట్యాంకు పక్కన వున్న నెల్లూరి బసవయ్య వ్యవసాయ బావి ద్వారా కూసుమంచి మండల కేంద్రంలో గల, ఓవర్ హెడ్ ట్యాంకులు పూర్తిస్థాయిలో వాటిని నింపి అ ట్యాంకుల ద్వారా కూసుమంచి గ్రామ ప్రజలకు నీరు అందించాలని, ఒక మంచి సంకల్పంతో మంగళవారం ఖమ్మం జిల్లా అదనపు కలెక్టర్ సత్య ప్రసాద్, కూసుమంచి ఎం పీ టీ సీ సభ్యులు మాదాసు ఉపేందర్, ఆర్ డబ్ల్యు ఎస్ ఈ ఈ, డి ఈ, యం పీ ఓ రామచంద్రరావు, కూసుమంచి పాలేరు పంచాయతీ కార్యదర్శులు శంకర్, నరేష్ పుల్లారెడ్డి తదితరులు పరిశీలించారు.

## రాజీవ్ స్వగృహ జలజ టౌన్ షిప్ ఆస్తులను ఖచ్చితమైన ధరల నిర్ణయానికి ప్రతిపాదనలు : జిల్లా కలెక్టర్ వి పి గౌతమ్



మొదటి పేజీ తరువాయి

జిల్లా కలెక్టర్/ చైర్మన్ అధ్యక్షతన ఏర్పాటు చేసిన జిల్లా స్థాయి కమిటీ సమావేశంలో జిల్లా కలెక్టర్ మార్గదర్శకాలపై రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ లిమిటెడ్, రెవెన్యూ, మున్సిపల్, ఆర్.అండ్.బి, రిజిస్ట్రేషన్ శాఖల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అసంపూర్తిగా ఉన్న 8 టవర్స్ (576), ఫ్లాట్స్, ఖాళీస్థలాన్ని 2013లో పనిచేపట్టబడి అసంపూర్తిగా ఉన్నటువంటి వాటి విలువను నిర్ధారించేందుకు ఏర్పాటు చేసిన సమావేశంలో కూలంకషంగా చర్చించి తదుపరి చర్య నిమిత్తం సంబంధిత ప్రతిపాదనలను ప్రభుత్వానికి సమర్పించేందుకు కమిటి ఆమోదం తెలిపడం జరిగిందన్నారు. నగరపాలక సంస్థ కమీషనర్ ఆదర్శ్ సురభి, రాజీవ్ స్వగృహ కార్పోరేషన్ ఎస్.ఈ సి.భాస్కర్‌రెడ్డి, ఆర్.అండ్.బి ఎస్ఈ శ్యాంప్రసాద్, జాయింట్ సబ్ రిజిస్ట్రార్ పద్మ, ఖమ్మం రెవెన్యూ డివిజనల్ అధికారి జి.గణేష్, కలెక్టరేట్ సూపరింటెండెంట్ మదన్‌గోపాల్, సంబంధిత శాఖల జిల్లా అధికారులు తదితరులు సమావేంలో పాల్గొన్నారు.

# మహాశివరాత్రికి ప్రత్యేక బస్సులు బస్సులు

**ఖమ్మం (సూర్య బ్యూరో)** మహాశివరాత్రి పర్వదినము ను పురస్కరించుకొని ఖమ్మం పాత బస్టాండు కాలవోడ్డు నుండి భక్తుల సౌకర్యార్థం తీర్థాల శ్రీ సంగమేశ్వర స్వామి దర్శనము కళ్యాణ మహొత్సవమునకు ప్రత్యేక బస్సులు ఏర్పాటు చేసినట్లు డిపో మేనేజర్ తెలిపారు. బస్సులు దానవాయిగూడెం, కామంచికల్ మీదుగా గుడి దగ్గరకు వెళ్తాయని,చార్జీ పెద్దలకు 30 రూపాయలు పిల్లలకు 20 రూపాయలని,ఇట్టి ప్రత్యేక బస్సులు 07.03.24 మధ్యాహ్నం నుండి 09.03.24 వరకు అందుబాటులో ఉంతాయన్నారు. భక్తులు ఇట్టి సదవకాశమును వినియోగించుకొని సురక్షితమైన, శుభప్రదమైన ఆర్టీసీ బస్సులలో ప్రయాణించి ఆ స్వామి వారి కృపకు పాత్రులు కావాలని కోరారు.



# వేరువేరు చోట్ల ఘోర రోడ్డు ప్రమాదాలు ఇద్దరి మృతి

**ముదిగొండ సూర్య మేజర్ న్యూస్ :** మరోచోట ముదిగొండ మండలం యడవల్లిలక్ష్మీ పురం వద్ద ఎదురుగా టిప్పర్ ఢీకొని ద్విచక్ర వాహనంపై వెళ్తున్న కూసుమంచి కి చెందిన పెంద్ర రాము అనే వ్యక్తి అక్కడికక్కడే మృతి. ముదిగొండ ఇద్దరు యువకులు కారు అదుపుతప్పి చెట్టుకు ఢీ కొని పందిరి గౌతమ్(21) అక్కడికక్కడే మృతి చెందాడు. పందిరి గౌతమ్ తన మిత్రుడు విక్టరీ వినయ్ కలిసి వారి ఫ్రెండ్ ఇన్నోవా కారును తీసుకుని అక్కడి నుంచి వరంగల్ వైపు వెళ్తున్నారు. ఆరెంపుల ఊరు శివారుకు రాగానే ఓ వాహనం ఎదురు రావడంతో దాన్ని తప్పించబోయి రోడ్డు పక్కనే ఉన్న చెట్టును బలంగా ఢీకొట్టారు. ఈ ప్రమాదంలో మృతిచెందిన గౌతమ్, గాయపడిన వినయ్, ఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.





# పోడులో పంటలసాగు నమోదును తనిఖీ చేసిన జేడీఏ

## పంటల నమోదు తప్పని సరి – జేడీఏ విజయలక్ష్మి



**సింగరేణి(కారేపల్లి మార్చి 6))** మండలంలో పోడు భూముల పంటలు సాగుచేస్తున్న రైతుల పంటల వివరాల నమోదును జిల్లా వ్యవసాయాధికారి విజయనిర్మల బుధవారం తనిఖీ చేశారు. కొత్తతండా, లాల్‌తండా గ్రామాల పరిధిలో అటవీ హక్కులుకల్గిన పోడు భూముల సందర్శించిన జిల్లా వ్యవసాయాధికారి రైతులతో మాట్లాడారు. పోడులో వేస్తున్న పంటల వివరాలను అడిగి తెలుసుకున్నారు. ప్రతి రైతు తాము సాగు చేస్తున్న పంటల వివరాలను తప్పని సరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. పంటల నమోదుతో ప్రభుత్వానికి పంటల సాగు విస్తీరణం, దిగుబడి అంచనా తెలుస్తుందన్నారు. ప్రభుత్వ రంగ సంస్థలకు పంటల అమ్మకాలు చేయాలన్నా, మార్కెట్‌కులో అమ్ముకోవాలన్నా పంటల ఆన్‌లైన్ నమోదు చేసి ఉండాలన్నారు. అనంతరం పెసర పంటను పరిశీలించి దానిలో పేనుబంక, మరకమచ్చల పురుగు నివారణకు చేపట్టాల్సిన సస్య రక్షణ చర్యలను రైతులకు వివరించారు. ఈకార్యక్రమంలో ఏవో కే.ఉమామహేశ్వర్‌రెడ్డి, ఏఈవో ప్రమీల తదితరులు పాల్గన్నారు.

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత

మొదటి పేజీ తరువాయి

సమాచారాన్ని తెలుసుకున్న స్థానిక ఎస్సై మధుబాబు తన సిబ్బందితో వాహనాల తనిఖీ చేపట్టిన క్రమంలో రేషన్ బియ్యం గుట్టు రట్టయింది. ఏపీ 16 టి వై 6599 లారీలో అక్రమంగా తరలిస్తున్న 200 క్వింటాళ్ల రేషన్ బియ్యం పట్టుకున్నామన్నారు. జగ్గయ్యపేట కు చెందిన లారీ డ్రైవర్ ఎస్ కె మస్తాన్, యజమాని ఎస్కే.అనవతుల్లా, ఆత్మకూరు జగదీష్ లపై కేసు నమోదు చేసినట్లు వెల్లడించారు. ఈ సందర్భంగా వైరా ఏసీపీ రెహమాన్ మాట్లాడుతూ ఖమ్మం సీపీ సునీల్ దత్ ఆదేశాల మేరకు రేషన్ బియ్యం దందాపై దృష్టి సారించినట్లు పేర్కొన్నారు. ఇలాంటి వారిపై క్రిమినల్ కేసులు నమోదు చేయడం జరుగుతుందన్నారు. రేషన్ బియ్యం అక్రమంగా రవాణాకు పాల్పడితే చట్టపరంగా చర్యలు తప్పవు అన్నారు.

# వాణి వివేకానంద విద్యాలయంలో ఇంగ్లీష్ ఫెయిర్ ప్రోగ్రాం



వైరాసూర్యమేజర్ న్యూస్ః–

వైరావాణి వివేకానంద విద్యాలయం వైరాలోబుధవారం రోజున ఇంగ్లీష్ ఫెయిర్ ప్రోగ్రాం చాలా ఘనంగా జరిగింది. ఈవెం ట్లో భాగంగా స్కూల్ విద్యార్థులు రైల్వే ప్లాట్ఫామ్ అండ్ ట్రైన్ సెటప్ ను అద్భుత ంగా తయారు చేశారు. ఈ ఈవెంట్స్ లో ఇంగ్లీష్ ట్రైని టీచర్స్ అండ్ స్కూల్ ఇంగ్లీష్ టీచర్ గైడెన్స్ లో స్కూల్ విద్యార్థులంతా రకరకాల ఆక్టివిటీస్ నిర్వహించి ఇది పాఠశాల ఉపాధ్యాయులను తల్లిదండ్రులను ఆశ్చర్యానికి గురి చేశారు. స్కూల్ రూమ్స్ అన్ని ఒకటి నుండి 18 రూమ్స్ లో ఒక్కొక్క రూమ్ లో ఒక్కొక్క యాక్టివిటీ నిర్వహించి ఫస్ట్ ఫ్లోర్ పార్ట్సఆఫ్ స్పీచ్ కారిడార్ హాలు ,గ్రౌండ్ టీ స్టాల్, కేఫ్, ఫ్రూటీ, ఫుడ్ ఐటమ్స్ ,ఆల్ఫాబెట్స్ నంబర్స్ ,అవర్ స్కై, మంత్ షేప్ ,సూపర్ మార్కెట్ హెల్తీ ,అండ్ అన్ హెల్తి ఫుడ్ జూ పార్క్, స్కూల్ మ్యాగజైన్ ,షార్ట్ ఫిలిం ,అనిమల్ అండ్ ట్రాఫిక్ లైట్స్, సొసైటీ ఫ్యాన్సీ డ్రెస్ ,కార్టూన్ క్యారెక్టర్స్ రోల్ ,ప్లేస్ రియల్ టైం కన్వర్షేషన్, ఫుడ్ ఐటమ్ డిస్ప్లే ,తెలంగాణ ట్రైబ్స్ గేమ్ జోన్ ,చైనీస్ విస్పర్ ,ఎఫ్ఎం ,స్కిట్స్ స్టోరీ న్యాయెటర్స్, సెక్యూరిటీ ,ఏటీఎం, రిజిస్ట్రేషన్ టికెట్ ,ఫీడ్బ్యాక్ ,సెక్యూరిటీ, ఎంట్రీ గేట్ ,ఎగ్జిట్ గేట్ ,ఇలా నంబర్ ఆఫ్ ఆక్టివిటీస్ నిర్వహించి వచ్చిన పేరెంట్స్ ను ఉపాధ్యాయులు ఆశ్చర్య చకతులను చేశారు. ఈ ప్రోగ్రాం లో పాఠశాల కరస్పాండెంట్ శ్రీ చుండూరి కోటేశ్వరరావు. మరియు ప్రిన్సిపల్ వాణి.స్పోకెన్ టీచర్స్ దాసు.పాల్గొన్న ,లక్ష్మీచంద్ర మేడం భావన ,మనోజ్ ,సాయికుమార్ అండ్ పాఠశాల తల్లిదండ్రులు మరియు ఉపాధ్యాయులంతా పాల్గొన్నారు.

# వృద్ధాశ్రమాలను ఆదరిద్దాం



వైరాసూర్యమేజర్ న్యూస్ః

వృద్ధులు ఎంతో అనుభవం కలిగి ఉంటారని వారి యొక్క అనుభవాలను మన తర్వాతి తరాల వారికి కూడా అనుభవాలను తెలియజేసే విధంగా మనం ఏర్పాటు చేసుకోవాలని లయన్స్ క్లబ్ వైరా అధ్యక్షులు పెనుగొండ ఉపేంద్ర రావు అన్నారు గొల్లపూడి వృద్ధాశ్రమం నందు కీర్తిశేషులు నరాల మహేశ్ రెడ్డి పుట్టినరోజు పురస్కరించుకొని వారి తల్లి గారైన అంగన్వాడి ఉపాధ్యాయురాలు అన్నపూర్ణ గొల్లపూడి వృద్ధాశ్రమం నందు వృద్ధులకు అన్నదాన కార్యక్రమం చేస్తున్న సందర్భంగా ఆయన మాట్లాడినారు గత కొన్ని సంవత్సరాల నుంచి గొల్లపూడి వృద్ధాశ్రమమునకు ఏ అవసరం ఉన్న లయన్స్ క్లబ్ వైరా వారు ఆ యొక్క అవసరాలను తీర్చే విధంగా కృషి చేస్తున్నారని ఆయన తెలియజేసినారు. ఈ కార్యక్రమంలో క్లబ్బు బాధ్యులు కట్ల సురేష్ ,తాడికొండ రాము, అన్నపూర్ణ వారి కుటుంబ సభ్యులు ఆశ్రమ నిర్వాహకులు విజయ వృద్ధులు తదితరులు పాల్గొన్నారు.

# మహా శివరాత్రి సందర్బంగా వైరా నుండి స్థానాల లక్ష్మీపురం కు ప్రత్యేక బస్సులు

– మదధిర డియం డి. శంకర్ రావు.



వైరాసూర్యమేజర్ న్యూస్ః–

మహా శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని ది.08/03/2024 శుక్రవారం నాడు వైరా నుండి స్థానాల లక్ష్మీపురం నకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్లు మధిర డిపో మేనేజర్ డి. శంకర్ రావు.ఒక ప్రకటన లో తెలియజేసారు. స్థానాల లక్ష్మీపురం నందు ప్రతి సంవత్సరం వేల మంది భక్తులు పుణ్య స్థానాలు ఆచరిస్తూంటారని,ఈ కార్యక్రమం లో భాగంగా మధిర డిపో వారు ప్రతి సంవత్సరం లాగానే ఈ సంవత్సరం కూడా వైరా పాత బస్టాండ్ నుండి కొత్త బస్టాండ్ మీదుగా స్థానాల లక్ష్మీపురం నకు ప్రత్యేక బస్సులను ఏర్పాటు చేశామని, ఈ బస్సులు 08/03/2024 శుక్రవారం తెల్లవారుజాము నుండి ప్రతి 10 నిమిషా లకి ఒక బస్సు చొప్పున స్వామి వారి కళ్యాణం పూర్తి అయ్యేవరకు తిరుగుతాయని తెలియజేసారు. కావున భక్తులు ఈ సదావకాశాన్ని సద్వినియోగం చేసుకొని సంస్థ అభివృద్ధికి తోడ్పాడాలని సూచించారు.

# విద్య తోనే మహిళాభివృద్ధి బాలికలు చదువులో రాణించాలి

## –డాక్టర్ స్వర్ణకుమారి (గైనకాలజిస్ట్)






ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్):

వీరనారి సావిత్రిబాయి పూలే మహిళా సంఘం ఖమ్మం నగరంలోని జెడ్పీ హాల్లోఅంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి మహిళా సంఘం అధ్యక్షురాలు పిఆర్ దేవి అధ్యక్షత వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ అంతరాజతీయ మహిళా దినోత్సవం పురస్కరించుకొని ఖమ్మం నగరంలోని వివిధ కళాశాలలో వ్యాసరచన పోటీలు నిర్వహించడం జరిగిందని ఈ పోటీలలో పాల్గొన్న విద్యార్థులకు మొదటి, ద్వితీయ, తృతీయ బహుమతులు ఇవ్వడం జరుగుతుందని చెప్పారు. తాము మహిళల్లో చైతన్యం తీసుకురావడానికి ఇటువంటి కార్యక్రమాలు నిర్వహించడం జరుగుతుందని మహిళలందరూ పెద్ద సంఖ్యలో పాల్గొని ఇటువంటి మంచి కార్యక్రమాలు విజయవంతం చేయాలని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా హాజరైన ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ స్త్రీ వైద్య నిపుణురాలు డాక్టర్ స్వర్ణ కుమారి మాట్లాడుతూ మహిళాభివృద్ధి విద్యతోనే సాధ్యమవుతుందని బాలిక విద్య అభివృద్ధికి మనం కృషి చేయాల్సిన అవసరం ఉందని కులమత తారతమ్యాలు లేని సమాజం కోసం మహిళలందరూ పాటుపడాలని ఆమె ఉద్బోదించారు. మహిళల పట్ల సమాజం చూపిస్తున్న వివక్షను విద్యతోటే అధిగమించవచ్చని తెలిపారు ఈ సందర్భంగా ఆమె మహిళలందరికీ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు తెలిపారు.సఖి అడ్మిన్ సరిత, మాట్లాడుతూ మహిళల్లో ఎటువంటి ఆత్మీయత భావం అందరికంటే తక్కువనే వైఖరి ఉండకూడదని సమాజంలో స్త్రీలు అన్ని రంగాలలో ముందుండాలంటే వారి హక్కుల కోసం పోరాడాలని అందుకు సఖి సెంటర్ ఎల్లవేళలా మహిళల్లో చైతన్య నింపడానికి పనిచేస్తుందని ఆమె చెప్పారు. బాధిత మహిళా సమస్యలపై ఎల్లప్పుడూ సఖి సెంటర్ లో కౌన్సిలింగ్ చేయడానికి అవసరమైన టువంటి లాయర్లు, సైకాలజిస్టులు అందుబాటులో ఉంటారని కాబట్టి మహిళలు ఎటువంటి అవసరాలలోనైనా సఖి సెంటర్ ని సంప్రదించవచ్చని తెలిపారు. యూనివర్సిటీ పీజీ కాలేజ్ లెక్చరర్ లక్ష్మీ హరిత మాట్లాడుతూ, మహిళలు ముఖ్యంగా బాలికలు సమాజం పట్ల పూర్తి అవగాహనతోటి ఉండాలని వారు తమ ఎంచుకున్న రంగంలో రాణించాలని కృషి ఉంటే దేన్ని అయినా మహిళలు సాధించవచ్చు అని ఆ విధంగా మహిళాభివృద్ధితోనే దేశాభివృద్ధి జరుగుతుందని చెప్పారు. ఖమ్మం నగరానికి చెందిన అడ్వకేట్ షేక్ నజీమా మాట్లాడుతూ, దేశంలో ఈనాటికి మహిళలపై అత్యాచారాలు, హింస, నేరాలకు పాల్పడుతున్నారని ఈ సమాజంలో స్త్రీలకు రక్షణ లేదని, నేటికీ దేశంలో కొన్ని ప్రాంతాలలో మహిళలపై కఠినమైన నేరాలకు పొడిగడుతున్నారని తెలిపారు మహిళలందరూ చట్టాలపై అవగాహన కలిగి ఉండాలని సూచించారు. ఇంకా ఈ కార్యక్రమానికి హాజరైన ప్రముఖ మహిళలు డాక్టర్ ప్రేమ లతా మహిళా ఆరోగ్య నోడల్ ఆఫీసర్ ఖమ్మం, మహిళా జర్నలిస్ట్ మధులత మాట్లాడుతూ, మహిళలు అని రంగాలలో అభివృద్ధి చెందాలని వారు ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో మహిళా సంఘం ప్రధాన కార్యదర్శి భూక్య ఉపేంద్ర, ఉపాధ్యక్షురాలు కామాన అనంతలక్ష్మి, భూక్యా మణి, చాట్ల సునీత, కార్యదర్శి రమ్య, సహాయ కార్యదర్శి నాగలక్ష్మి, ఝాన్సీ, జ్యోతి, కోశాధికారి సత్యవతి, సంఘం సభ్యులు బి నాగేంద్ర ,కే భవాని ,విజయ ఎన్ లక్ష్మి ,ప్రసన్న ,శృతి. వివిధ కళాశాలల విద్యార్థినిలు, తదితరులు పాల్గొన్నారు.

# 80 రోజుల్లోనే గ్రామంలో అభివృద్ధి

**–రామచంద్రపురంలో అభివృద్ధిలో పరుగులు**

**– సీసీ రోడ్లు ప్రారంభించిన ఎమ్మెల్యే రాగమయి**

**– హాజరైన రాష్ట్ర నేత మట్టా దయానంద్**

**– అధికారుల సఖ్యతతో మెలగాలి**





పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్....

సత్తుపల్లి శాసన సభ్యులుగా 80 రోజుల్లోనే నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలు పూర్తి చేయడం జరిగిందని సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ అన్నారు. పెనుబల్లి మండలం రామచంద్రపురం గ్రామంలో రూ. 21 లక్షలు వ్యయంతో నూతనంగా నిర్మించిన సీసీ రోడ్లను బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మట్టా రాగమయి, రాష్ట్ర నాయకులు డాక్టర్ దయానంద్ కరిముల్లా ఆధ్వర్యంలో రామచంద్రాపురం గ్రామస్తులు ఘన స్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ... 10 సంవత్సరాలుగా అభివృద్ధికి నోచుకోని రామచంద్రపురం గ్రామంలో త్వరితగతిన అభివృద్ధి కార్యక్రమాలు చేపట్టడం జరిగిందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడిన కొద్ది రోజుల్లోనే ఇరవై ఒక్క లక్షల నిధులతో సీసీ రోడ్ల నిర్మాణం పూర్తి చేయడమే కాకుండా మిగిలిన అభివృద్ధి కార్యక్రమాలు, మంచినీటి సదుపాయం కల్పించడం జరుగుతుందని హామీ ఇచ్చారు. ఇతర గ్రామ సమస్యలపై స్థానిక గ్రామస్తులు పలు వినతి పత్రాలు అందించారు. గ్రామంలోని పలు సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. అధికారుల వద్దకు సమస్యలతో వచ్చే ప్రజలను గౌరవంతో సానుకూలంగా వ్యవహరించి ప్రజా సమస్యలను సత్వరమే పరిష్కరించే విధంగా అధికారులు మసులుకోవాలని విజ్ఞప్తి చేశారు. ప్రజా ప్రతినిధులైన, అధికారులైన ప్రజల కోసమే పని చేయాలని ప్రజాబిష్టం మేరకు నడుచుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో తాసిల్దార్ గంటా ప్రతాప్, ఎంపీడీవో అన్నపూర్ణ, పంచాయతీ ప్రత్యేక అధికారి ఎంపిఓ వాల్మీకి కిషోర్, జేఈ రమేష్, పంచాయతీ సెక్రెటరీ హరిత, కాంగ్రెస్ పార్టీ నాయకులు చీకటి రామారావు, నీలాద్రి చైర్మన్ చీకటి నరసింహారావు, బుక్కా కృష్ణ వేణి, పంది వెంకటేశ్వరరావు, మాలోతు రాధాకృష్ణ, కాకా వెంకటేశ్వర్లు, పొట్లపల్లి వెంకటేశ్వర్లు, బొర్రా కోటేశ్వరావు, మిట్టపల్లి కిరణ్ కుమార్, మేకతొట్టి కాంతయ్య, మామిళ్ల సత్యనారాయణ, గోగినేని రమేష్, పసుమర్తి విశ్వనాథ్, గద్దె శ్రీను, శీలం వెంకటేష్ రెడ్డి, దొంతు మాధవరావు, కావిటి శ్రీను, చిలుకు బత్తుల చెన్నారావు, మల్లెల రాజ, మనకూరి భద్రారెడ్డి, పద్దం భాస్కర్, తొర్లికొండ మోహన్ రావు, సగ్గుర్తి కృష్ణయ్య, గోదా చెన్నారావు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు పాల్గొన్నారు.

# మహిళ సాధికారత కోసం పాటు పడే మహోన్నత వ్యక్తి

-భారత ప్రధానమంత్రి నరేంద్రమోడీ

-కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి

**నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్**



మహిళ సాధికారత కోసం పాటు పడే మహోన్నత వ్యక్తి ప్రధానమంత్రి నరేంద్రమోడీ అని కిసాన్ మోర్చా రాష్ట్ర అధ్యక్షుడు కొండపల్లి శ్రీధర్ రెడ్డి అన్నారు.పాలేరు నియోజకవర్గ స్థాయి లో నేలకొండపల్లి మండల కేంద్రంలో నారి శక్తి వందన్ కార్యక్రమం ను కన్వీనర్ అనంతు ఉపేందర్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లా డుతూ.....మహిళలు అన్ని రంగాలలో రాణించాలని సూచించారు. సామాజిక,సేవా కార్యక్రమాలలో ముందుండాలని అన్నారు. దేశం అభివృద్ధి చెందాలంటే మహిళలకు రాబోయే రోజులలో ఎక్కువ అవకాశాలు కల్పించాలని అన్నారు.బీజేపీ ప్రభుత్వం కృషి వలన నేడు దేశంలో ప్రతీ రంగంలో మహిళలకు అవకాశాలు వస్తున్నాయని అన్నారు.పార్లమెంట్ సమావేశాల లో కేంద్రం మహిళలకు 33 శాతం రిజర్వేషన్ అమలు చేసినట్లు తెలిపారు. బిల్లు వలన మహిళలకు అనేక రంగాలలో అత్యున్నత గౌరవం దక్కుతుందని అన్నారు.మహిళలకు అనేక సంక్షేమ పథకాలను బిజెపి ప్రవేశపెట్టిందని అన్నారు.ఈ సందర్భంగా పలువురు మహిళలకు ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి విజయ రెడ్డి, డాక్టర్ గోంగూర వెంకటేశ్వర్లు,జిల్లా కార్యదర్శి రవికుమార్, బీజేవైఎం జిల్లా అధ్యక్షుడు అనంత ఉపేందర్,పాగర్తి సుధాకర్,షర్ఫుద్దీన్,సయ్యద్ మోహినుద్దీన్, గోపి, కాసాని ఉదయ్,సరిత, పుల్లమ్మ,సూరగాని లక్ష్మి,బుజ్జి,సుహాసిని, నాగమణి,అంజమ్మ,సునీత, తదితరులు పాల్గొన్నారు.

# పాతకాలవకు వెంటనే నీటిని విడుదల చేయాలి..

-బీనీళ్లు లేక ఎండిన పంటలకు ప్రభుత్వమే నష్టపరిహారం అందించాలి..... పోతినేని



**కూసుమంచి సూర్య (మేజర్ న్యూస్)...**



నీళ్లు లేక ఎండిపోయిన వారి పంటలకు ప్రభుత్వం నష్టపరిహారం ఇవ్వాలని తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర అధ్యక్షుడు సిపిఎం రాష్ట్ర నాయకులుపోతినేని సుదర్శన్ రావు ప్రభుత్వాన్నిడిమాండ్ చేశారు. పాలేరు రిజర్వాయర్ పాత కాలువ పరిధిలో నీళ్లు లేక వరి పంటలు వేల ఎకరాలు ఎండిపోతున్నాయని, వెంటనే పాలేరు పాత కాలువ ద్వారా నీటి ని విడుదల చేసి, పంటలను ఆదుకోవాలని స్థానిక రైతులతో కలిసి బుధవారం మండలంలోని మల్లేపల్లి, జక్కేపల్లి ,పెరిక సింగారం గ్రామాల్లో ఉన్న పంటపొలాలను పరిశీలించారు.పాలేరు నుండి విడుదలయ్యే నీళ్లు పాత కాలువ ద్వారా అందక ఎండిన పొలాలను ,ఎండిన కాలువలో గడ్డి మొలచి వున్న,ఎండిన వాగులను రైతు సంఘం నాయకులు, ఆయకట్టు రైతులతో కలిసి పోతినెని పరిశీలించిన అనంతరం పెరికసింగారం గ్రామంలో వున్న పంటపొలాలు మధ్య ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ... సాగర్ ఆయకట్టు పరిధిలో పాలేరు పాత కాలువ పరిధిలో నీళ్లు వస్తాయని, ఆశతో రైతులు ఆయకట్టు పరిధిలో కూసుమంచి, నేలకొండపల్లి మండలాల్లో సుమారు పదివేల ఎకరాల వరి సాగు చేశారని, ప్రస్తుతం వరి పొలాలు పొట్ట దశలో ఉన్నాయని, ఆయకట్టు పరిధిలో రైతులు ఒక్కొక్క ఎకరానికి 25 నుంచి 30 వేల రూపాయల వరకు పెట్టుబడులు పెట్టి నష్టపోయే పరిస్థితి ఉందని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. ఇప్పటికైనా ఒక తడికి నీళ్లు ఇస్తే కొంతమేరకు పంటలను రక్షించుకోగ లుగుతారని, కొన్ని వేల ఎకరాలు నీరు అందక ఇప్పటికే పూర్తిగా ఎండిపోతున్నాయని, ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి ఒక్క తడికైనా నీళ్ళు అందించాలని అందించి ప్రభుత్వాన్ని ఆదుకోవాలని డిమాండ్ చేశారు.ప్రస్తుతం పాలేరు జలాశయం నీటిమట్టం 11 అడుగులుగా ఉందని, గతంలో పాలేరు జలాశయంలో 9 అడుగులు నీళ్ళు వున్న గత ప్రభుత్వం పాత కాలువకు నీరు అందించి రైతన్నలను ఆదుకున్నా సంఘటన గుర్తుచేశారు. కానీ ప్రస్తుతం జిల్లాకు ముగ్గురు మంత్రులు ఉన్న పట్టించు కోవటంలేదని ఆవేదన వ్యక్తంచేశారు. ఇప్పటికైనా రాష్ట్ర మంత్రులు స్పందించి పంటలకు నీటిని విడుదల చేసి పంటలను రక్షించే విధంగా చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో తెలంగాణ రైతు సంఘం రాష్ట్ర నాయకులు బండి రమేష్ , రైతు సంఘం మండల అధ్యక్ష కార్యదర్శులు తోటకూరి రాజు, బిక్కసాని గంగాధర్, జిల్లా నాయకులు యడవల్లి రమణారెడ్డి, శీలం గురుమూర్తి, మల్లెల సన్మతరావు, ముకుంద రెడ్డి, మండల నాయకులు మూడు గన్యా నాయక్,కర్ల బాబు, పందిరి వీరారెడ్డి, మల్లేపల్లి సిపిఎం గ్రామ శాఖ కార్యదర్శి చీలంచర్ల రాధాకృష్ణ, మాధవరావు, ఆయకట్టు పరిధి రైతులు, తదితరులు పాల్గొన్నారు

# నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్

**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్):**



నెహ్రూ యువ కేంద్ర ఆధ్వర్యంలో జిల్లా యువ అధికారి అన్వేష్ చింతల ఆదేశాల మేరకు, అకౌంట్స్ అండ్ ప్రోగ్రామింగ్ ఆఫీసర్ కమర్తపు భానుచందర్ సహకారంతో, తెలంగాణ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాల, కొత్తగూడెం లో బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ నిర్వహించడం జరిగింది. బ్లాక్ లెవెల్ స్పోర్ట్స్ మీట్ లో భాగంగా కబడ్డీ, ఖో ఖో, టగ్ ఆఫ్ వార్, వాలీబాల్ ఆటలను ఆడించడం జరిగింది. గెలుపొందిన విజేతలకు ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఎమ్మార్వో శ్రీ పుల్లయ్య చేతుల మీదుగా బహుమతులు అందజేయడం జరిగింది. ఇందుకు సహకరించినందుకు కాలేజీ ప్రిన్సిపల్ రాజేశ్వరి కి, అధ్యాపకులు అనురాధ సునీత,యశోద, శ్వేత కి కాలేజ్ యాజమాన్యానికి నెహ్రూ యువ కేంద్ర తరపున కృతజ్ఞతలు తెలియజేశారు. ఈ యొక్క కార్యక్రమంలో ఎన్.వై.కే వాలంటీర్ గాదే మనశ్విని, కదారి ఉష, తదితరులు పాల్గొన్నారు.

# ఎంపీ వద్దిరాజును సత్కరించిన రాజ్యసభ సభ్యులు బండి

**ఖమ్మం సూర్య బ్యూరో.**



రాజ్యసభకు తిరిగి ఏకగ్రీవంగా ఎన్నికైన వద్దిరాజు రవి చంద్రను సహచర సభ్యులు డాక్టర్ బండి పార్థసారథి రెడ్డి సత్కరిం చారు.ఎంపీ రవి చంద్రను బుధవారం రాత్రి హైదరాబాద్ బంజారాహిల్స్ ఎమ్మెల్యే కాలనీలోని ఆయన నివాసంలో డాక్టర్ రెడ్డి మర్యాదపూర్వకంగా కలిసి శాలువాతో సత్కరించి హృదయపూర్వక శు భాకాంక్షలు తెలిపారు.అలాగే, ఎంపీ వద్దిరాజుకు ఆర్టీసీ మాజీ ఛైర్మన్ బాజిరెడ్డి గోవర్ధన్,బీఆర్ఎస్ నాయకులు గాలి అనిల్ కుమార్ లు శు భాకాంక్షలు చెప్పారు.

# ఇరు వర్గాల మధ్య ఘర్షణ

- ఒక వ్యక్తికి తీవ్ర గాయాలు
- రామచంద్ర రావు బంజర్ లో ఉద్రిక్తత
- బాధితున్ని పరామర్శించిన స్థానిక ఎమ్మెల్యే

**పెనుబల్లి సూర్య మేజర్ న్యూస్...**



పెనుబల్లి మండలం రామచంద్రరావు బంజర్ గ్రామంలో ఉద్రిక్తత చోటుచే సుకు ంది. ఇరువర్గాల మధ్య జరిగిన ఘర్షణలో ఒక వ్యక్తికి తీవ్ర గాయాల య్యాయి. పోలీసులు తెలిపిన కథనం ప్రకారం బుధవారం రామచంద్ర బంజర గ్రామంలో యాదవ సంఘం ఎన్నికలు జరిగాయి. మధ్యాహ్న సమయంలో రంగారావు బంజర గ్రామానికి చెందిన సోమరాజు సీతారామారావు తన కారులో వెళుతుండగా ఎలమర్తి శ్రీను ఇంటి సమీపంలో కొందరు వ్యక్తులు కారుని అడ్డగించి కర్రలతో రాళ్లతో దాడి చేసి భయభ్రాంతులు గురి చేశారని కారులో ప్రయాణిస్తున్న బలుసుపాటి రాంబాబుని అనే వ్యక్తిని కారుల నుండి బయటకు లాగి కర్రలతో దాడి చేశారు. ఈ దాడిలో రాంబాబు తీవ్రంగా గాయాలు అయ్యాయి. కారు ముందు భాగం పాక్షికంగా ధ్వంసమైందని చుట్టుపక్కల వారు అడ్డుకోవడంతో దాడి చేసిన వ్యక్తులు వెళ్లిపోయారని బాధితుడు ఫిర్యాదు మేరకు వియ్యం బంజర్ ఎస్ఐ కె. వెంకటేష్ కేసు నమోదు చేసి విచారణ చేపట్టారు. పెనుబల్లి ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న ఘర్షణ లో గాయపడ్డ బాధితుడు రాంబాబుని స్థానిక ఎమ్మెల్యే డాక్టర్ మట్టా రా గమయి దయానంద్ పరామర్శించి వివరాలు అడిగి తెలుసుకున్నారు.

# వైకుంఠ దామాన్ని ఇల్లుగా మార్చుకున్న వ్యక్తి

**ఖమ్మం సూర్య బ్యూరో.**



ఖమ్మం నగరంలోని ప్రకాష్ నగర్ చిన్న మున్నేరు వద్ద గత ప్రభుత్వం మున్సిపల్ కార్పోరేషన్ నిధులు వెచ్చించి వైకుంఠ దామం నిర్మించింది .అలా నిర్మించిన వైకుంఠ దామంలో మృతి చెందిన వ్యక్తుల అస్తులను భద్రపరిచే గది, కొందరూ ఇప్పుడు ఇల్లుగా మార్చుకున్నారు.ఏకంగాఅక్కడే నివాసం ఉంటూ కాపురం సాగిస్తున్నారు.పొద్దునుంచి సాయంత్రం వరకు ఆప్రాంతంలో అకాల మృతి చెందిన మృతదేహాలకు అంత్యక్రియలు చేస్తుంటారు. సాయంత్రం అవ్వగానే వైకుంఠ దామానికి తాళం వేయాల్సిన మున్సిపల్ కార్పోరేషన్ జవాన్ బాధ్యతను మరిచాడు.ఇంకేముంది అస్థికలు చెట్ల పొదల్లో దాచుకునే పరిస్థితి కుటింబికులకు దాపురించింది.అంతే కాకుండా అక్కడే నివాసం ఉండే వ్యక్తి...ప్రభుత్వ నిబంధనలను ఉల్లం ఘించి మృతదేహాలను గుండెపోగు చిరంజీవి అనే వ్యక్తి కాల్చకుండా, బొందలు తీసి ఖననం చేయడం విస్తుగొల్పుతోందని స్థానిక ప్రజలు ఆరోపించారు.బొందలు తీసి మృతదేహాలను పెట్టడంతో,కుక్కలు బొందను తోడి మృతదేహాలను తింటున్నాయని ఆరోపిస్తున్నారు.కర్మలు చేసే గదిని కూడా వాడుకుంటున్నారు.ఖమ్మం మున్సిపల్ కార్పోరేషన్ అధికారులు స్పందించి వైకుంఠ దామంలో నివాసం ఉండే రూం ఖాళీ చేయించి...బొందలను తీసే వ్యక్తులపై చర్యలు తీసుకోవాలని ప్రకాష్ నగర్ ఏరియా ప్రజలు విజ్ఞప్తి చేస్తున్నారు.

# తునికాకు సేకరణ టెండర్లు ప్రక్రియ పూర్తి చేయాలి

**- ప్రూనింగ్ పనులు చేపట్టాలి.**
**- కట్టరేటు 5 రూపాయలు ఇవ్వాలి.**
**- గిరిజనుల జీవనాధారం పై దెబ్బ కొడితే ఉద్యమం ఉధృతం చేస్తాం.**
**- తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం.**
**- తెలంగాణ ఆదివాసీ గిరిజన సంగం.**



పినపాక/కరగూడెం సూర్య (మేజర్ న్యూస్)– తునికాకు సేకరణ టెండర్లు వెంటనే పిలిచి, ప్రూనింగ్ పనులు చేపట్టాలని తెలంగాణ వ్యవసాయ కార్మిక సంఘం, తెలంగాణ ఆదివాసీ గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు చెర్ప సత్యం కొమరం కాంతారావు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు, ఈ సందర్భంగా తాసిల్దార్ కార్యాలయంలో వినతి పత్రం అందజేశారు ఈ సందర్భంగా వారు మాట్లాడారు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రాష్ట్రవ్యాప్తంగా 194 తునికాకు యూనిట్లకు టెండర్లు పిలవాల్సి ఉండగా కేవలం 26 యూనిట్లకే టెండర్లు ఖరారు చేయడం వల్ల 168 యూనిట్లు పెండింగ్ లో ఉన్నాయని తెలిపారు, ప్రభుత్వం సకాలంలో టెండర్లు పిలిచి, ప్రూనింగ్ పనులు ప్రారంభిస్తేనే ఆకు ఎక్కువ నాణ్యత ఉంటుందన్నారు, లక్షలాది మంది ఆదివాసీలు,గిరిజనులు,పేదలకు తునికాకు సేకరణ రెండవ పంటగా ఉపాధిని కల్పిస్తున్నదని అన్నారు, ప్రతిఏటా డిసెంబర్, జనవరి నుంచే సేకరణ ప్రక్రియకు సంబంధించిన పనులను అటవీశాఖ మొదలు పెట్టేది.ఈ ఏడాది మాత్రం ఆ ప్రక్రియ నత్తనడకను తలపిస్తున్నదనీ. ఇప్పటిదాకా టెండర్ల ప్రక్రియనే పూర్తవ్వలేదనీ టెండర్లను,ప్రూనింగ్ ప్రక్రియలను సకాలంలో చేపట్టకుంటే లక్షలాది మంది పేదల ఉపాధికి గండి పడే అవకాశముంది.తునికాకు సేకరణ పనుల జాప్యంతో దీనిపై ఆధారపడిన ఆదివాసీలు, గిరిజనులు,గిరిజనేతరులు ఆందోళనలో ఉన్నారు.పరోక్షంగా వేలాది మందికి ఉపాధి లభిస్తున్నది.ప్రతి ఏటా టెండర్ల ప్రక్రియ పూర్తిచేసిన తర్వాత ఫిబ్రవరి చివరి వారంలో కొమ్మకొట్టుడు (ప్రూనింగ్) పనులను ప్రారంభిస్తారు.ప్రూనింగ్ తర్వాత 45 రోజులకు తునికాకు ఏపుగా పెరిగి కోతకు వస్తుంది.సకాలంలో, ఎక్కువ ప్రాంతంలో ప్రూనింగ్ జరిగితే ఎక్కువ ఆకు దిగుబడి వచ్చే అవకాశముంటుంది.తద్వారా ఆదివాసీలు,గిరిజనులు, గిరిజనేతర పేదలకు ఉపాధి ఎక్కువగా దొరుకుతుంది.అయితే, తునికాకు సేకరణకు సంబంధించిన ప్రక్రియలో జాప్యం నెలకొంది.ఆంధ్రప్రదేశ్, ఛత్తీస్‌గఢ్, మధ్యప్రదేశ్, జార?ండ్,మహారాష్ట్ర, ఒడిశా రాష్ట్రాల్లో టెండర్లు 90 శాతం దాకా పూర్తయ్యాయి.ఇక్కడ అటవీ శాఖ చొరవ తీసుకుని సరిగా స్పందించడం లేదని దీనిని బట్టే అర్థమవుతున్నది.సకాలంలో కొమ్మకొట్టుడు పనులు పూర్తి కాకుంటే పెద్ద ఎత్తున ఉపాధిని కార్మికులు కోల్పోయే ప్రమాదం పొంచి ఉంది.తునికాకు సీజన్‌లో ఒకొక్క కుటుంబం 30 వేల రూపాయల నుంచి 50 వేల రూపాయల వరకు సంపాదించుకుంటుంది.అంతే మొత్తాన్ని బోనస్ రూపంలో రాష్ట్ర ప్రభుత్వం వారికి ఇస్తుంది.ఈ తునికాకు సీజన్ ద్వారా వచ్చే ఆదాయాన్ని దృష్టిలో పెట్టుకునే ఆదివాసీ గిరిజనులు పెండ్లి, తదితర శుభకార్యాలను పెట్టుకుంటారు.దీనిపై ఆధారపడే సంతల్లో,మార్కెట్‌లో ఆర్థిక కార్యకలాపాలు బాగా పుంజుకుంటాయి.టెండర్ల సమయంలో ప్రభుత్వానికి రాయల్టీ రూపంలో కాంట్రాక్టర్లు చెల్లించిన మొత్తాన్ని ఖర్చులు పోనూ మిగతా డబ్బును కార్మికులకే తిరిగి బోనస్ రూపంలో చెల్లించడం ఆనవాయితీ.దీన్ని 2006 నుంచి అమల్లోకి తెచ్చారు.అయితే,రాష్ట్ర ప్రభుత్వం,ఆటవీశాఖ చొరవ చూపి తునికాకు సేకరణ కూలీలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు,రాష్ట్ర ప్రభుత్వం చొరవ చూపకపోతే సీజన్‌లో జరిగే నష్టానికి ప్రభుత్వమే బాధ్యత వహించాలి.పెండింగ్‌లో ఉన్న తునికాకు బోనస్ చెల్లించాలని, తునికాకు కట్ట రేటు 50ఆకుల కొట్టుకు ఐదు రూపాయలు ఇవ్వాలని డిమాండ్ చేశారు, లేకపోతే ఆందోళన, పోరాటాలు ఉధృతం చేస్తామని హెచ్చరించారు అనంతరం తాసిల్దార్ నాగప్రసాద్ కు వినతి పత్రం అందజేశారు.

# 6వ బెటాలియన్ ను సందర్శించిన ఎమ్మెల్యే కూనంనేని



లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– కొత్తగూడెం నియోజక వర్గ శాసనసభ్యులు కూనంనేని సాంబశివరావు బుధవారం చాతకొండ గ్రామంలో పర్యటించారు.ఈ క్రమంలో మండలపరిధిలోని 6వ బెటాలియన్ ను సందర్శించి అక్కడ పరిస్థితులను క్షుణ్ణంగా పరీక్షించారు. బెటాలియన్ అదనపు కమాండెంట్ ఏ.అంజ య్యా రోడ్డు నిర్మాణం గురించి ఎమ్మెల్యేకి విన్నవించడం జరిగింది.దానికి ఎమ్మెల్యే సానుకూలంగా స్పందించారు.ఈ కార్యక్రమానికి బెటాలియన్ అసిస్టెంట్ కమాం డెంట్లు డి .సత్యనారాయణ, జవహర్ లాల్, రషీద్ అలి , ఆర్.ఐలు, ఆర్.ఎస్.ఐలు, బెటాలియన్ పోలీసు సిబ్బంది అందరూ పాల్గొనడం జరిగింది.

# పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలి

**–పి ఓ డబ్ల్యు రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ**



గుండాల, సూర్య (మేజర్ న్యూస్)– మహిళల నిర్ణయాధికారాన్ని కాలరాసే పితృస్వామ్య భావజాలానికి వ్యతిరేకంగా పోరాడాలని ప్రగతిశీల మహిళా సంఘం (పి ఓ డబ్ల్యు) రాష్ట్ర ప్రధాన కార్యదర్శి అందె మంగ, రాష్ట్ర నాయకురాలు వై జానకి పిలుపునిచ్చారు. అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరించుకొని మండల కేంద్రంలో ఆ సంఘం మండల కమిటీ ఆధ్వర్యంలో బుధవారం మహిళలచే భారీ ప్రదర్శన నిర్వహించారు. అనంతరం ఏర్పాటు చేసిన సమావేశంలో వారు మాట్లాడుతూ మోడీ ప్రభుత్వం పిత్రస్వామ్య భావజాలాన్ని పెంచి పోషిస్తుందని మహిళలు తమ జీవితాన్ని ఎంపిక చేసుకునే హక్కు పై పితృస్వామ్య సంకెళ్లు బలోపేతం చేసే మనువాద భావజాలాన్ని అనుసరిస్తున్న మోడీ ప్రభుత్వానికి వ్యతిరేకంగాపోరాడాలని కోరారు.ఏజెన్సీ ప్రాంతంలో మహిళలను చైతన్యవంతులు చేసేటందుకు సాగిన ప్రతిఘటన పోరాటంలో రంగవల్లి, స్నేహలత,నిర్మల, అంకమ్మ, సుసేనా, చింతా లక్ష్మి ఎందరో పోలీస్ కాల్పుల్లో అమరులయ్యారని వారి ఆశయ సాధన కోసం ప్రతి ఒక్క మహిళ పోరాడాలని పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో పి ఓ డబ్ల్యు నాయకురాలు, రోల్లగడ్డ ఎంపీటీసీ కత్తి రాజేశ్వరి, యాసారపు వెంకటలక్ష్మి, గుండాల మాజీ సర్పంచ్ కొమరం సీతారాములు, మాజీ ఉప సర్పంచ్ మానాల ఉపేందర్, అరేం నరేష్, గడ్డం లాలయ్య, ఈసం కృష్ణ, మల్యాల మల్లేష్,పాయం ఎల్లన్న, బానోతులాలు,బానోత్ వెంకన్న, తదితరులు పాల్గొన్నారు.



# ప్రజల అవసరాలు అనుగుణంగా అభివృద్ధి పనులు

**- ఏజెన్సీ గ్రామాల రహదారులకు ప్రాధాన్యతనిస్తున్నా**
**- అభివృద్ధి పనుల్లో నాణ్యతాలోపిస్తేసహించేదిలేదు**
**- కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు**
**- లక్ష్మీదేవిపల్లి మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ఎమ్మెల్యే**





లక్ష్మీదేవిపల్లి,సూర్య(మేజర్ న్యూస్)– ప్రజల అవసరాలను గుర్తించి అందుకు అనుగుణంగా పల్లెల్లో అభివృద్ధి పనులను ప్రాధాన్యతా క్రమంలో చేపడుతున్నామని, త్వరలోనే రహదారుల సమస్యలేని నియోజకవర్గంగా కొత్తగూడెం రూపుదిద్దుకుంటుందని కొత్తగూడెం శాసనసభ సభ్యులు కూనంనేని సాంబశివరావు పునరుద్ఘాటించారు. వివిధ పథకాల క్రింద లక్ష్మీదేవిపల్లి మండలపరిధిలోని సాటివారిగూడెం, చాతకొండ, హమాలీ కాలనీ, శ్రీనగర్ కాలనీ, ప్రశాంతినగర్, లోతువాగు, అనిశెట్టిపల్లి గ్రామాలకు మంజూరైన రోడ్లు, డ్రైనేజీ నిర్మాణ పనులకు బుధవారం కూనంనేని శంకుస్థాపన చేశారు. ఈ సందర్భంగా ఏర్పాటైన శంకుస్థాపన సభల్లో కూనంనేని మాట్లాడుతూ ప్రజా క్షేత్రంలో ఉండే తనకు సమస్యలపై పూర్తి అవగాహన ఉందని, ప్రజల నుంచి విజ్ఞప్తులు రాకపోయినప్పటికీ సమస్యను గుర్తించి పరిష్కరించేందుకు శక్తివంచన లేకుండా కృషిచేస్తున్నట్లు చెప్పారు. రోడ్లు, డ్రైనేజీల నిర్మాణమే కాకుండా వచ్చే వేసవిని ఎదుర్కొనేందుకు కావాల్సిన తాగునీటి పథకాలకు ప్రతిపాదనలు సిద్ధం చేసి సంబంధిత శాఖల మంత్రులకు, అధికారయంత్రంగానికి అందించామని, ఈ నీటి పథకాలకు త్వరలో రూ.కోటిలు మంజూరు లభించనుందని తెలిపారు. నియోజకవర్గ వ్యాపితంగా జరుగుతున్న అభివృద్ధి పనులను అధికారులు నిత్యం పర్యవేక్షించాలని, నాణ్యతలో తేడావస్తే సహించేదిలేదని హెచ్చరించారు. పనులను పర్యవేక్షించాల్సిన భాద్యత కేవలం అధికారులదే కాదని ప్రజలు సైతం నాణ్యతపై ధ్రుష్టి సారించి అనుమానం వస్తే అధికారుల దృష్టికి తేవాలన్నారు. త్వరితగతిన పనులు పూర్తిచేసి ప్రజలకు అందుబాటులోకి తేవాలని కోరారు. ఈ కార్యక్రమంలో ఎండిఓ చలపతిరావు, పంచాయతిరాజ్ ఏ ఈ శివలాల్, లక్ష్మీదేవిపల్లి తహసీల్దార్ ప్రసాదరావు, మిషన్ భగీరథ ఏఈ వెంకటస్వామి, కొత్తగూడెం మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్, సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, లక్ష్మీదేవిపల్లి ఎంపిపి భూక్య సోనా, ఎంపీటీసీ నునావత్ గోవింద్, పలువురు స్థానిక సంస్థల ప్రజాప్రతినిధులు, స్థానికులు పాల్గొన్నారు.

# కరువును కలిసికట్టుగా ఎదుర్కొందాం






**-ఆన్ లైన్‌లో 'రైతు నేస్తం' ప్రారంభించిన సీఎం రేవంత్ రెడ్డి**

టేకులపల్లి సూర్య (మేజర్ న్యూస్) – కరువు వచ్చినా.. ఎంత కష్టం వచ్చినా రైతులకు తమ ప్రభుత్వం అండగా ఉంటుందని ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి రైతులకు భరోసా ఇచ్చారు. ప్రస్తుతం రాష్ట్రంలో కరువు పరిస్థితులున్నాయని, కలిసికట్టుగా కరువును ఎదుర్కుందామని సీఎం పిలుపునిచ్చారు. ఈ రైతు నేస్తం ప్రారంభ కార్యక్రమంలో ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు, టూరిజం, ఎక్సైజ్ శాఖ మంత్రి జూపల్లి కృష్ణారావు, సంబంధిత అధికారులు తదితరులున్నారు. ఈ కార్యక్రమాన్ని టేకులపల్లి మండలం ముత్యాలంపాడు క్రాస్ రోడ్డులోని రైతు వేదికలో బుధవారం ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య ఆన్లైన్ కార్యక్రమాన్ని ప్రారంభించారు. వీడియో కాన్ఫరెన్స్ దృశ్య శ్రవణ విధానం ద్వారా రైతులకు ఆధునిక సాంకేతిక విధానాలపై అవగాహన కల్పించారు. రైతులు నూతన పద్ధతులు అనుసరించి వ్యవసాయాన్ని చేయాలని సూచించారు. రాష్ట్రవ్యాప్తంగా 2601 రైతు వేదికలు ఉన్నాయని, వీటిలో 'రియల్ టైమ్ సొల్యూషన్ త్రూ డిజిటల్ ప్లాట్‌ఫాం' ప్రాజెక్టు కింద ప్రయోగాత్మకంగా మొదటి విడత 110 కేంద్రాల్లో ఈ వ్యవస్థను ఏర్పాటు చేయడం జరిగింది. తెలంగాణ స్టేట్ టెక్నాలజీ సర్వీసెస్ లిమిటెడ్ దీనికి పరికరాలు సమకూర్చింది. టీఫైబర్, బీఎస్ఎన్ఎల్‌లు కనెక్టివిటీ కేబుల్ నెట్‌వర్క్‌ను సమకూర్చాయి. వచ్చే ఉగాది కి మిగిలిన అన్ని రైతువేదికల్లో ఈ వ్యవస్థను అనుసంధానం చేయాలని ప్రభుత్వం నిర్ణయించడం జరిగిందని, శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష, పరస్పర విషయ మార్పిడికి జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా రైతువేదికలకు లింక్ చేస్తామని, శాస్త్రవేత్తలు, విస్తరణ అధికారులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చిస్తారన్న ఆయన డిజిటల్ సేవలలో భాగంగా శాస్త్రవేత్తలు, నిపుణులు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటారని, రైతు వేదికల్లో ప్రతి మంగళవారం, శుక్రవారం రైతులకు నేరుగా ఆన్‌లైన్‌లో శిక్షణ కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. కార్యక్రమంలో ఇల్లందు ఏడిఏ వాసవిరాణి , జిల్లా మార్కెటింగ్ అధికారి అలీమ్, ఇల్లందు వ్యవసాయ అధికారి పి.సతీష్, టేకులపల్లి ఏవో అన్నపూర్ణ , జిల్లా వ్యవసాయ శాఖ ఏవో అశోక్ , తహసిల్దార్ నాగ భావాని, ఎంపీడీవో రవీంద్రరావు, టేకులపల్లి పిఎసిఎస్ చైర్మన్ లక్కినేని సురేందరరావు, ఇల్లందు పిఎసిఎస్ చైర్మన్ మెట్ల క్రిష్ణ, మాణిక్యారం ఎంపీటీసీ రోజా, మాజీ ఆత్మ చైర్మన్ కిన్నెర నర్సయ్య, వైస్‌ఎంపీపీ ఉండేటి ప్రసాద్, ఎంపీటీసీలు రామకృష్ణ, బి. సరోజ ఇతర అధికారులతో పాటు రైతులు పాల్గొన్నారు.

## మన హక్కుల కోసం మనమే కదం తొక్కాలి.

**-సమాన హక్కులకోసం, సమర శంఖం పూరిద్దాం.**

**-శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ పద్మ.**



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– పట్టణ కన్వీనర్ కే సత్య అధ్యక్షతన జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా మహిళలందరూ చైతన్యవంతులు అవ్వాలని, మన హక్కుల కోసం మనమే కదం తొక్కాలని శ్రామిక మహిళా జిల్లా కన్వీనర్ జి పద్మ పిలుపునిచ్చారు. లారీ అసోసియేషన్ హాల్ లో జరిగిన సభలో పద్మ మాట్లాడుతూఇప్పుడున్న కేంద్ర ప్రభుత్వం మహిళలపై బిజెపి కేంద్ర ప్రభుత్వం వచ్చిన తర్వాత మహిళలపై అత్యాచారాలు పెరిగిపోయాయని, మహిళలు బయటకెళ్ళి చదువుకోకూడదని, చదువుకోవడం వల్లనే అత్యాచారాలు జరుగుతున్నాయని బిజెపి ఎంపి బ్రిజ్ భూషణ్ సింగ్ చెప్పడం సిగ్గుచేటని అన్నారు. మహిళల మీద అత్యాచారం చేసిన కూడా కేంద్ర ప్రభుత్వం ఎక్కడా కూడా తనని దండించలేదని ఆమె ఆవేదనవ్యక్తం చేశారు. చిన్నచూపు చూస్తున్న విధానాన్ని తిప్పి కొట్టాలని అనారు. బీజేపీ అధికారాన్ని మోడీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్మిక ,కర్షక లోకం అంతా అనేక ఇబ్బందిలు పడుతున్నా పరిస్థితి ఉందన్నారు . స్కీం వర్కర్లలో అందరూ మహిళ కార్మికులే కష్టపడితే గాని కడుపు నిండని పరిస్థితులలో మహిళలు ఉన్నారన్నారు. ఈరోజు మహిళల్ని ఎక్కడ పనిచేసిన ఒక విలాస వస్తువుగా వాడుకునే పరిస్థితి కేంద్ర బీజేపీ ప్రభుత్వం చేస్తున్నది కాబట్టి బిజెపిని ఎండగట్టలని అన్నారు. ప్రతి మహిళా చైతన్యవంతురా మారాలని మనం వేసే ప్రతి అడుగు చాలా ఆలోచనదాయకంగా ఉండాలని ఆమె అన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్వైజర్ దీప, సిఐటియు పట్టణ కన్వీనర్ కే సత్య, ఐద్వా పట్టణ అధ్యక్షులు క్రాంతి ,అంగన్వాడి సెక్టార్ లీడర్ రమ్య, అచ్చి కృష్ణవేణి, ముంతాజ్, లక్ష్మి, నాగమణి, రమాదేవి, సావిత్రి, ఆశ పి హెచ్ సి నాయకులు రమణ, ఉష, పద్మ, మరియమ్మ, ఐద్వా నాయకులు ఇందిరా, సునీత, పద్మ, అపర్ణ, తదితరులు పాల్గొన్నారు.

## పలు శుభ అశుభ కార్యక్రమాలకు హాజరైన ఎమ్మెల్యే కోరం కనకయ్య. దమ్మాలపాటి.



ఇల్లందు టౌన్, సూర్య (మేజర్ న్యూస్)– ఇల్లందు మున్సిపల్ పరిధిలోని సింగరేణి కమిటీ హాల్లో బుధవారం జరిగిన కల్తీ వారి పెళ్లి వేడుకలకు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య, ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు హాజరై నూతన వధూవరులైన సారిక,అజయ్ కుమార్ లను ఆశీర్వదించారు. నిండా నూరేళ్లు సుఖసంతోషాలతో జీవించాలని కోరారు.అనంతరం పట్టణంలోని 24వ వార్డులకు చెందిన అలుగుల లక్ష్మి, పాకాల పాటి దేవరాజు ల దశదిన కర్మలకు బుధవారం ఇల్లందు మున్సిపల్ చైర్మన్ దమ్మాలపాటి వెంకటేశ్వరరావు ఇల్లందు శాసనసభ్యులు కోరం కనకయ్య హాజరై మృతుల చిత్రపటాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. వారి కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని ప్రకటించారు. ఈ కార్యక్రమంలోనాయకులు కోరం సురేందర్, మడుగు సాంబమూర్తి, 22వ వార్డు కౌన్సిలర్ అంకపాక నవీన్ కుమార్,మధుకర్ తదితరులు పాల్గొన్నారు.



## సోనియమ్మ ఫోటోకు పాలాభిషేకం

అశ్వాపురం,సూర్య (మేజర్ న్యూస్)– తెలంగాణ రాష్ట్ర కాంగ్రెస్ ప్రభుత్వం 200 యూనిట్లు ఉచిత విద్యుత్ అమలు చేసినందుకు గాను అశ్వాపురం మండలం మల్లెలమడుగు గ్రామ పంచాయతీ కాంగ్రెస్ పార్టీ కమిటీ హర్షం వ్యక్తం చేసారు.బుధవారం గ్రామంలో 0 బిల్లు తీసిన సందర్భంగా కాంగ్రెస్ పార్టీ అధినేత జాతీయ నాయకురాలు సోనియా గాంధీ ఫోటో కు పాలాభిషేకం చేసి ,హర్షం వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమం లో స్థానిక ఎంపిటిసి బేతం రామకృష్ణ, పార్టీ నాయకులు, ఆవుల రవి, రాగం మల్లయ్య, సురకంటి వెంకటరమణ, సామకురి వెంకన్న, దేవరపు శ్రీను,బారాసు సంపత్,బచ్చు వెంకటరమణ,మనది వెంకన్న,దేపంగి వెంకటరమణ, గుర్రం చెన్నయ్య, బేతం బాబు, యువజన విభాగం నాయకులు,మహిళ కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.





## ఉపాధి హామీ కూలీల పని ప్రదేశాలలో అన్ని సౌకర్యాలు కల్పించండి.

**- ఎంపీడీఓ.రామకృష్ణ**



పినపాక, సూర్య (మేజర్ న్యూస్) – ఉపాధి హామీ కూలీలు పనిచేసే ప్రదేశాలలో అన్ని సౌకర్యాలను కల్పించాలని, ఎటువంటి ఇబ్బంది లేకుండా వేసవి దృష్టిలో ఉంచుకొని తాగునీటి సౌకర్యం ఏర్పాటు చేయాలని పినపాక ఎంపీడీవో రామకృష్ణ ఆదేశించారు. బుధవారం పినపాక ఎంపీడీవో కార్యాలయంలో సెక్రటరీలు,



ఉపాధి హామీ సిబ్బందితో సమావేశాన్ని ఏర్పాటు చేశారు.పనులు కోరిన ప్రతి కుటుంబానికి వందరోజుల పనిని కల్పించాలని ఆదేశించారు. పని దినాలను పంచాయతీల వారీగా విభజించి ప్రతి ఫీల్డ్ అసిస్టెంట్కు టార్గెట్లను నిర్దేశించామన్నారు. టార్గెట్ ప్రకారం పనుల డిమాండ్లు పెట్టి ప్రతి గ్రామంలో వేతనదారులకు విధిగా ఉపాధి పనులు కల్పించాలన్నారు. ప్రభుత్వం నిర్దేశించిన కొలతల ప్రకారం పనుల్లో క్వాలిటీ, క్వాంటిటీ వుండే విధంగా వేతనదారులకు పనులు చేయించాలన్నారు. ఏప్రిల్, మేలో నెలలో ఎండల తీవ్రతను దృష్టిలో ఉంచుకొని మండుటెండలో కాకుండా ఉదయం, సాయంత్రం వేళల్లో మాత్రమే వేతనదారులతో పనులు చేయించాలన్నారు. ప్రతి పనికి విధిగా ఫోన్లో ఫోటోలు, వీడియోలు తీసి భద్రపరచుకోవాలని అధికారులు అడిగినప్పుడు వాటిని వర్క్ ఫైల్స్ ఆధారంగా చూపించాలన్నారు. ఈ సమావేశంలో ఎంపిఓ వెంకటేశ్వరరావు, ఏపీఓ వీరభద్రస్వామి, సెక్రటరీలు, ఉపాధి హామీ సిబ్బంది పాల్గొన్నారు.

# పీసా చట్టం ద్వారా ఆదివాసీలకు న్యాయం చేయాలి - అదివాసీ సేన




ఇల్లందు టౌన్, సూర్య( మేజర్ న్యూస్)- ఇల్లందు మండలం సిఎస్‌పి. బస్తీ గ్రామపంచాయతీపరిధిలోని సున్నం రాజయ్య నగర్ ఆదివాసీల కు పీసా చట్టం ద్వారా ఆదివాసీలకు న్యాయం చేయాలని ఆదివాసీ సేన రాష్ట్ర సహాయ కార్యదర్శి న్యాయవాది ఊకె రవి డిమాండ్ చేశారు. సీఎస్పీ బస్తీలో బుధవారం ఆదివాసీల సమస్యలను చర్చించేందుకు గ్రామ సభను ఏర్పాటు చేసామని రవి అన్నారు. ఈ సందర్భంగా సున్నం రాజయ్య నగర్ లో 50 ఆదివాసి కుటుంబాలు ఆదివాసి సేన సంఘం లో చేయడం జరిగిందని ఆయన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన అదివాసీలకు ఇళ్ళు లేక 2011 లో అప్పటి తహసీల్దార్ ఇచ్చిన ఇందిరమ్మ ఫేజ్ 2 క్రింద ఇండ్లస్థలం కేటాయించారని,ఆనాటి నుండి గుడిసెలు వేసుకొని ఉంటున్న ఆదివాసీల ను పట్టించుకోకుండా అధికారులు ఇబ్బందులకు గురించేస్తున్నారని అన్నారు. గ్రామంలో కరెంట్, తాగు నీరు, రోడ్డు, సౌకర్యాలను కల్పించాలన్నారు. సున్నం రాజయ్య నగర్ ఆదివాసీలకు అదివాసీ సేన అండగా ఉంటుందని అన్నారు. వీరి సమస్యల పరిష్కారానికి పోరాటాలు నిర్వహిస్తామని తక్షణమే పీసా గ్రామ సభను ఏర్పాటు చేయాలని కోరారు.ఈ కార్యక్రమంలో రాష్ట్ర నాయకులు కల్తీ నరేష్,అదివాసీ సేన జిల్లా కోకన్వీనర్ వజ్జ సురేష్, సోడే శ్రీను,తెల్లం బాబు,వర్స శశి కాంత్, మూతి జయసుధ, తాటి కుమారి, తోలేం కుమారి, ఈసం లక్ష్మి, స్వర్ణలత, అనిత, రాజేష్, భారతి తదితరులు పాల్గొన్నారు.

# రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్ రైతులకు అవగాహన



బూర్గంపాడు సూర్య( మేజర్ న్యూస్) - తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతునేస్తం కార్యక్రమాన్ని వీడియో కాన్ఫరెన్స్ ద్వారా బుధవారం లాంఛనంగా ప్రారంభించారు. ఈ కార్యక్రమాన్ని నియోజకవర్గ అధికారులు, రైతులకు బూర్గంపాడు మండలకేంద్రంలో రైతువేదికలో ఏర్పాటు చేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో కార్యక్రమం ప్రారంభం అనంతరం వ్యవసాయ శాస్త్రవేత్తలు ఆయా మండలాల రైతులతో నేరుగా సంభాషించి పంటల సాగు, నూతన పద్ధతులు, చీడ, పీడల నివారణ తదితర అంశాలపై చర్చించి సలహాలు, సూచనలు రైతులకు అందజేశారు. ఈ వీడియో కాన్ఫరెన్స్లో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ప్రతి సీజన్లో రైతులు ఎదుర్కొనే సమస్యలను దృష్టిలో పెట్టుకుని ఎప్పటికప్పుడు వారికి సలహాలు, సూచనలు ఇచ్చేందుకు రైతునేస్తం ఉపయోగపడుతుందని, నేరుగా రైతులు వ్యవసాయ నిపుణులతో మాట్లాడే వీలుకలుగుతుందని తెలిపారు. ఈ కాన్ఫరెన్స్ లో తహశీల్దార్ ముజాహిద్, ఎంపీడీవో జమలారెడ్డితో పాటు మణుగూరు, కొత్తగూడెం డీఏవో కార్యాలయ ఏడీఏలు తాతారావు, లాల్ చంద్, ఏడు మండలాల వ్యవసాయాధికారులు శంకర్, రామశివరావు, వెంకటేశ్వర్లు, అనిల్, సాయిశంతన్, వెంకటేశ్వర్లు, రామారావులతో పాటు ఏఈవోలు, రైతులు పాల్గొన్నారు.

# ఆటోను ఢీకొన్న ట్రావెల్ బస్సు

## -ముగ్గురికి తీవ్రగాయాలు

బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) - ఆటోను వెనుక నుంచి ట్రావెల్ బస్సు ఢీకొన్న సంఘటన మండల పరిధిలోని లక్ష్మీపురం వద్ద బుధవారం తెల్లవారుజామున చోటుచేసుకుంది. దీనికి సంబంధించి బాధితులు తెలిపిన వివరాల ప్రకారం మహబూబాబాద్ నుంచి వస్తున్న ఆటోను హైదరాబాద్ వైపు నుంచి వచ్చే శ్రీకృష్ణ ట్రావెల్ బస్సు వెనుక నుంచి ఆటోను ఢీకొట్టింది. ఈ సంఘటనలో ఆటోలో ప్రయాణీస్తున్న ముగ్గురికి తీవ్రగాయాలయ్యాయి. వారిని భద్రాచలం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించి వైద్యుల సూచన మేరకు ఖమ్మంలో ప్రయివేటు ఆసుపత్రికి తరలించారు. ఆటోలో ప్రయాణీస్తున్న చెన్నూరు సతీష్ పాటు మరో ఇద్దరికి తీవ్రగాయాలయ్యాయని, చెన్నూరు సతీష్ తలకు బలమైన గాయమై పరిస్థితి విషమంగా ఉన్నట్లు బాధితుని తల్లి వెంకటరమణ తెలిపింది. అయితే ఆమె పోలీసుస్టేషన్లో ఫిర్యాదు చేయగా పోలీసులు కేసును దర్యాప్తు చేస్తున్నారు.



# సీఎం సభా ఏర్పాట్ల పరిశీలన



బూర్గంపాడు, సూర్య (మేజర్‌న్యూస్) - తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఈనెల 11న భద్రాచలం పర్యటన నేపథ్యంలో బూర్గంపాడు మండలం లక్ష్మీపురంలో నిర్వహించ తలపెట్టిన సభా ఏర్పాట్లను జిల్లా ఎస్పీ బిరుదరాజు రోహిత్ రాజ్ బుధవారం సాయంత్రం పరిశీలించారు. సభా ప్రాంగణాన్ని పరిశీలించి భద్రతా చర్యలకు ఏర్పాట్లు చేయాలని కిందిస్థాయి అధికారులకు సూచనలు చేశారు. సభా ఏర్పాట్లను పరిశీలించిన వారిలో పాల్వంచ డీఎస్పీ సతీష్ కుమార్, సీఐ వినయ్‌కుమార్, ఎస్సై సుమన్‌తో పాటు మాజీ సొసైటీ చైర్మన్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డి, లక్ష్మీపురం ఉపసర్పంచ్ పోతిరెడ్డి వెంకటేశ్వరరెడ్డిలు పాల్గొన్నారు.

# మహిళ సదస్సు కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- మణుగూరు మండలంలోని గుట్ట మల్లారంలో మహిళ దినోత్సవం సందర్భంగా బుధవారం ఏర్పాటు చేసిన మహిళా సదస్సు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు.ఈ సందర్భంగా మొల్లమాంబ విగ్రహానికి పూలమాల వేసారు.అనంతరం మహిళలను సన్మానించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ప్రజాప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# ధ్వజస్తంభ, మల్లికార్జున స్వామి వారి విగ్రహా ప్రతిష్ట లో పాల్గొన్న ఎమ్మెల్యే పాయం



మణుగూరు,సూర్య (మేజర్ న్యూస్)- మండలపరిధిలోని సమితి సింగారం లో శ్రీ కోదండ రామాలయంలో ధ్వజస్తంభ పునః ప్రతిష్ట, శ్రీ మల్లికార్జున స్వామి వారి విగ్రహ ప్రతిష్టాపన మహోత్సవ కార్యక్రమంలో ఎమ్మెల్యే పాయం వెంకటేశ్వర్లు పాల్గొన్నారు. శ్రీ కోదండ రామాలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ సభ్యులు,ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

# సీని సెలబ్రిటీస్, జబర్దస్త్ టీం లచే ఇల్లందులో శివరాత్రి ఉత్సవాలు

ఇల్లందు, సూర్య (మేజర్ న్యూస్)- మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా మొట్టమొదటిసారిగా ఇల్లందులో మహాశివరాత్రి ఉత్సవాలను నిర్వహిస్తున్నట్లు కమిటీ సభ్యులు బుధవారం ఎమ్మెల్యే కోరం కనకయ్య క్యాంపు కార్యాలయంలో విలేకరుల సమావేశంలో తెలిపారు. మహాశివరాత్రి పర్వదినం సందర్భంగా తెలుగు రాష్ట్రాల్లో శైవక్షేత్రాలన్నీ శివనామస్మరణతో మారుమోగుతూ ప్రముఖ శైవక్షేత్రాలన్నీ భక్తులతో కిటకిటలాడుతాయన్న సందర్భంలో భాగంగానే ఎన్నడు లేని విధంగా ఇల్లందు జేకే కాలనీ సింగరేణి గ్రౌండ్ లో సాయంత్రం జాగరణ చేసే భక్తులను ఆకట్టుకునేందుకు సినీ సెలబ్రిటీస్,జబర్దస్త్ టీం లచే ప్రత్యేకంగా ఎమ్మెల్యే కోరం కనకయ్య ఆధ్వర్యంలో సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు తెలిపారు.ఈ కార్యక్రమానికి ఇల్లందు పరిసర ప్రాంత ప్రజలందరూ విచ్చేసి భక్తిశ్రద్ధలతో శివనామ స్మరణలతో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు.సమావేశంలో కమిటీ సభ్యులు దొడ్డ డానియల్,దమ్మాలపాటి వెంకటేశ్వరరావు,మడుగు సాంబమూర్తి,ఎంపీటీసీ రాము,తదితరులు పాల్గొన్నారు.



## సీఎం రేవంత్ సభా స్థలాన్ని పరిశీలించిన పొదెం



బూర్గంపాడు, సూర్య (మేజర్ న్యూస్) మండల పరిధిలోని లక్ష్మీపురం ఈనెల 11న జరగనున్న సీఎం రేవంత్ రెడ్డి బహిరంగ సభకు సంబంధించి స్థలాలను జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు పొదెం వీరయ్య బుధవారం నాయకులతో కలిసి పరిశీలించారు. సభకు సంబంధించి స్థలాన్ని పరిశీలించి ఏర్పాట్లు చేసేందుకు చర్యలు చేపట్టాలని సభా నిర్వాహకులకు సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ సభ్యులు దుర్గాప్రసాద్, చందా సంతోష్ కుమార్,మైనార్టీ జిల్లా అధ్యక్షులు మహిమూద్, బూర్గంపాడు భద్రాచలం మండలాల అధ్యక్షుడు దుగ్గెంపూడి కృష్ణారెడ్డి, సరెళ్ల నరేష్, ఎడారి ప్రదీప్, అడబాల వెంకటేశ్వరరావు, బెల్లంకొండ వాసుదేవరావు, పూలపెల్లి సుధాకర్ రెడ్డి, బాదం రమేష రెడ్డి ,పిచ్చిరెడ్డి, కాటం వెంకట్రామిరెడ్డి, కాజా, సరెళ్ల వెంకటేష్, సుధీర్, రహీంఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రారంభమైన పగిడిద్దరాజు జాతర.



గుండాల, సూర్య (మేజర్‌న్యూస్) – దక్షిణ భారతదేశంలో అతి పెద్ద ఆదివాసి జాతరైన మేడారం సమ్మక్క భర్త పగిడిద్దరాజు జాతర మండల పరిధిలోని యాపలగడ్డ గ్రామంలో బుధవారం ప్రారంభమైంది. 3 రోజుల పాటు నిర్వహించే ఈ జాతరకు తెలంగాణ రాష్ట్రంలోని పలు జిల్లాలకు చెందిన భక్తులు అధికసంఖ్యలో హాజరై మొక్కులు చెల్లించుకుంటారు. పగిడిద్దరాజు అరెమ్ వంశీయుడు కావడంతో మేడారం ట్రస్ట్‌బోర్డు చైర్మన్ అరెమ్ లచ్చుపటేల్ ఆధ్వర్యంలో ఈసారి జాతర ఏర్పాట్లు ఘనంగా నిర్వహించారు. బుధవారం సాయంత్రం పగిడిద్దరాజును గుట్ట నుండి తీసుకువచ్చి సమ్మక్క పగిడిద్దరాజు ఎదురిల్లు కార్యక్రమం ఘనంగా నిర్వహించారు. నేడు నిండు జాతర జరగనుండగా వనం నుండి జనంలోకి ఆదివాసి సాంప్రదాయాలతో పగిడిద్దరాజును తీసుకువచ్చి గద్దెలపై ఘనంగా ప్రతిష్టిస్తారు. ఈ జాతర సందర్భంగా ఉమ్మడి ఖమ్మం, వరంగల్ జిల్లాస్థాయి వాలీబాల్ పోటీలను జాతర నిర్వాహకులు ఘనంగా నిర్వహిస్తున్నారు.

## సింగరేణిలో ఐఎన్టియుసి ఏరియా బ్రాంచ్ కమిటీలు

**– హర్షం వ్యక్తం చేసిన యూనియన్ నాయకులు**

కొత్తగూడెం సింగరేణి, సూర్య (మేజర్‌న్యూస్) – కొత్తగూడెం ఏరియాలోని ఐఎన్టియుసి బ్రాంచ్ కమిటీలు ప్రకటించిన సందర్భంగా కమిటీ మెంబర్స్ అందరూ హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆల్ ఇండియా ప్రెసిడెంట్ డాక్టర్ బి.సంజీవరెడ్డి, సెక్రటరీ జనరల్ బి.జనక్ ప్రసాద్, జనరల్ సెక్రెటరీ త్యాగరాజు, ఐఎన్ టియుసి కొత్తగూడెం ఏరియా వైస్ ప్రెసిడెంట్ ఎండి రజాక్‌కు బుధవారం ధన్యవాదాలు తెలియజేశారు, సింగరేణి ఏరియాలోని మైన్స్ ఓ.సీ.పీ, డిపార్ట్మెంట్స్‌లోని ఉద్యోగుల అందరికీ బ్రాంచ్, ఆర్గనైజింగ్ కమిటీలలో అవకాశాలు రావడంతో యూనియన్ నాయకులందరూ ఐఎన్ టియుసి అధినాయకత్వానికి సహాయ సహకారాలు అందిస్తామని రానున్న రోజులలో యూనియన్ బలోపేతానికి కృషి చేస్తామని సహకరిస్తామని తెలియచేశారు.



## ప్రజాపాలన కాంగ్రెస్ కే సాధ్యం



**– డీసీఎం ఎస్ చైర్మన్ కొత్వాల**

పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – తెలంగాణ రాష్ట్రంలో ప్రజాపాలన కాంగ్రెస్‌కే సాధ్యమని ఉమ్మడి ఖమ్మంజిల్లా డీసీఎంఎస్ వైస్ చైర్మన్, జిల్లా కాంగ్రెస్ నాయకులు కొత్వాల శ్రీనివాసరావు అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం ఆరు గ్యారంటీలలో భాగంగా గృహాజ్యోతి 200 యూనిట్లలోపువారికి ఉచిత కరెంటు పథకం జీరో బిల్లుల కార్యక్రమంలో కొత్వాల పాల్గొన్నారు. పాల్వంచ మండలంపరిధిలోని జగన్నాధపురం గ్రామంలో విద్యుత్ జీరో బిల్లుల పంపిణి సందర్భంగా కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ప్రజలతో కలిసి కార్యకర్తలు సంబురాలు జరిపారు. కేక్‌కట్ చేసి, మిఠాయిలు పంచిపెట్టారు. బాణాసంచా కాల్చారు. ఈ సందర్భంగా కొత్వాల మాట్లాడుతూ పేద, బడుగు, బలహీనవర్గాల ప్రజల అభివృద్ధి కాంగ్రెస్ ప్రభుత్వంలోనే జరుగుతుందన్నారు. ఎన్నికల వాగ్ధానాల్లోని ఆరు గ్యారంటీలు మహిళలకు ఉచిత రవాణా సౌకర్యం, రూ.10 లక్షల ఆరోగ్యశ్రీ పథకం, రూ.500 లకే గ్యాస్ పంపిణి, 200 యూనిట్లలోపు ఉచిత విద్యుత్ వంటి పథకాలు పూర్తి అయ్యాయన్నారు. త్వరలోనే మిగిలిన రెండు గ్యారంటీలను అమలు చేసి, ఎన్నికల వాగ్ధానాలను నెరవేర్చడంలో కాంగ్రెస్ చిత్తశుద్ధి చాటుతుంద న్నారు. ఈ కార్యక్రమంలో రూరల్ ఎ ఈ నరేందర్, తులసీరామ్, మండల కాంగ్రెస్ అధ్యక్షులు కోండం వెంకన్న, మాజీ జెడ్పిటిసి మాలోత్ నందనాయక్, మాజీ సర్పంచ్ అనిత, కాంగ్రెస్ నాయకులు కోండం పుల్లయ్య, బాదర్ల జోషి, గంధం నర్సింహారావు, పులి సత్యనారాయణ, కామచారి, ధర్మసోత్ రాములు, వరదాచారి, పెల్లి రాంరెడ్డి, జంకి, దయాకర్ రెడ్డి, ధర్మసోత్ బాబు, కుమార్, గండు భరత్‌లి, తదితరులు పాల్గొన్నారు.

## బలవంతపు భూ సేకరణ ఆలోచనలను విరమించుకోవాలి

**-తప్పుడు పద్దతులలో జరుగుతున్న పీసా గ్రామసభలనూ రద్దు చేయాలి**

**-పిసా గ్రామసభను అవమాన పరిచిన అధికారుల పై కఠిన చర్యలు తీసుకోవాలి**

**– భూ నిర్వాసితులకు ఇంటికి ఒక ఉద్యోగం అవకాశం కల్పించాలి**




మణుగూరు,సూర్య(మేజర్ న్యూస్) – మండల పరిధి లోని రామానుజవరం రెవిన్యూ పరిధిలో గల, తిర్లాపురం పంచాయతీలో సింగరేణి విస్తరణలో భాగంగా పిసా గ్రామ సభ నిర్వహించడం జరిగింది. ఈసందర్భంగా పిసా మణుగూరు మండల అధ్యక్షుడు సోడే రవికుమార్ దొర మాట్లాడుతూ పీసా గ్రామసభ ను అధికారులు అవమానపరిచారని, పిసా గ్రామ సభ విధి విధానాలు పాటించకుండా , అసంపూర్తిగా తప్పుడు పద్ధతులను పాటిస్తూ, తూ తూ మంత్రంగా నిర్వహించడం పై అధికారుల తీరుపై మండిపడ్డారు. ఏజెన్సీ ప్రాంతంలో పని చేస్తున్న అధికారులు ఏజెన్సీ చట్టాలపై పూర్తిగా అవగాహన కల్గి ఉండాలి కానీ, వారు ఇష్టం వచ్చినట్లు వ్యవహరించడం సరైన పద్ధతి కాదని, పీసా గ్రామ సభకు పంచాయితీ ప్రత్యేక అధికారి ఎలా అధ్యక్షత వహిస్తారు అని ప్రభుత్వ అధికారులను నిలదీయడం జరిగిందన్నారు. పిసా గ్రామసభ ముందు అసంపూర్తి సమాచారంతో హాజరవడం పాటు, పిసా గ్రామ సభ ముందు డీపీ ఆర్ రిపోర్ట్ సమర్పించాల్సి ఉండగా, అవేమీ లేకపోవడం, చట్టాలు వచ్చి దశాబ్దాలు గడుస్తున్నప్పటికీ వాటిని అమలకుపరచకపోవడం సిగ్గుచేటు అని అన్నారు.ఏజెన్సీ ప్రాంతంలో భూ సేకరణ చట్టం 2013 ప్రకారం భూమి కోల్పోయిన ఆదివాసులకు, మెరుగైన ప్యాకేజ్ తో పాటు, ఆర్, ఆర్, సింగరేణి కంపెనీలో ఉద్యోగ అవకాశం కల్పించాలి, భూ సేకరణ లో ఎల్. టి . ఆర్ చట్టాన్ని, సుప్రీం కోర్టు గతంలో ఇచ్చిన సమతా జడ్జిమెంట్ నూ పరిగణలోనికి తీసుకోవాలని, అని డిమాండ్ చేయడం జరిగింది. అధికారుల ధ్యాస అంత భూములు సింగరేణి దార దత్తం చేయాలని ఆలోచన తప్ప , ఆదివాసుల గోస వినే పరిస్థితి లేదని అన్నారు.దీనిపై పిసా గ్రామసభకు హాజరైన అధికారులు స్పష్టమైన హామీ ఇవ్వకపోవడంతో, భూములు ఇవ్వడం మాకు ఇష్టం లేదు అని, ఆదివాసి రైతులు ఆందోళన చేయడం జరిగింది. ఆదివాసి రైతులు అడిగిన ప్రశ్నలకు అధికారుల వద్ద సరైన సమాధానం లేకపోవడంతో, దీంతో గ్రామ సభలో సంతకాలు చేయకుండా ,పిసా గ్రామసభను రద్దు పరచాలని కోరుతూ గ్రామస్థులు,ఆదివాసి రైతులు వెనుతిరగడం జరిగింది.

## నాగ సీతారాములుకు కాంగ్రెస్ ఎంపిసీటు కేటాయించాలి

**– యాదవ సంఘం మండల అధ్యక్షులు మార్గం అంకయ్య**



పాల్వంచ, సూర్య (మేజర్‌న్యూస్) – కాంగ్రెస్ పార్టీనే నమ్ముకొని ఎవరు ఎన్ని ప్రలోభాలకు గురిచేసిన లొంగకుండా పార్టీకే కట్టుబడిన యువకుడు ఆధ్యాత్మికవేత్త నాగ సీతరాములుకు ఎంపి సీటును కేటాయించాలని పాల్వంచ మండల యాదవ సంఘం అధ్యక్షులు మార్గం అంకయ్య డిమాండ్ చేశారు. బుధవారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ ఏ పార్టీలైన జనాభాలో అత్యధికంగా ఉన్న బిసి ఓట్లతో గద్దెనెక్కి, అధికారంలోకి వచ్చిన తర్వాత బిసీలను విస్మరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఏ ఒక్క ఎమ్మెల్యే సీటు కూడా బిసీలకు కేటాయించలేదని, కేటాయించిన సీట్లు అగ్రకులాలకు, ఆధిపత్య కులాలకు కేటాయించి బిసీలను ప్రక్కన పెట్టారని, కొత్తగూడెం నియోజకవర్గం బిసీల నియోజకవర్గం ఉన్న బీసిలకు కేటాయించే సాంప్రదాయంను కూడా కాంగ్రెస్ పరిగణలోకి తీసుకోకుండా విస్మరించి, అగ్రకులానికి కేటాయించిందన్నారు. బిసీల ఓటు బ్యాంకులకు తప్ప పాలకులుగా పనిచేయలేమా, తరతరాల నుండి అన్ని పార్టీలు బిసిలను ఓటు బ్యాంకుగానే ఉపయోగించుకుంటున్నారని, బిసీలకు సరైన గౌరవం, ప్రాధాన్యత, పాలనలో భాగస్వామ్యం కల్పించడం లేదని, ఇది సరైంది కాదని ఆవేదన వ్యక్తం చేశారు.

## ఫ్రెండ్స్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో పరీక్ష కిట్లు వితరణ

కొత్తగూడెం, సూర్య (మేజర్‌న్యూస్) – ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం ఆధ్వర్యంలో చుంచుపల్లి మండలం బాబుక్యాంప్‌లోని జడ్పి హై స్కూల్‌లో పదో తరగతి విద్యార్థులకు పరీక్ష కిట్లు వితరణగా అందచేశారు. బుధవారం జరిగిన ఈ కార్యక్రమానికి సెంట్రల్ వర్క్‌షాప్ జనరల్ మేనేజర్ (ఈఅండ్ఎమ్) ఎన్.దామోదరరావు ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. పేద విద్యార్థులకు పరీక్ష ప్యాడ్, జామెట్రీ కిట్‌లు అందజేయడం మంచి పరిణామన్నారు. విద్యార్థులు మానసిక ఒత్తిడికి గురికాకుండా పరీక్షలు రాయాలని కోరారు. యువత సామాజిక కార్యక్రమాలలో ముందుండాలి అన్నారు. విద్యార్థి దశ నుండే సామాజిక స్పృహను అలవర్చుకోవాలని సూచించారు. ఫ్రెండ్స్ ఫౌండేషన్ కొత్తగూడెం వ్యవస్థ వ్యవస్థాపకుడు సిహెచ్ శ్రీకాంత్ ను అభినందించారు. ముందుగా విద్యార్థులకు పరీక్షా కిట్లను అందజేశారు. ఈ కార్యక్రమంలో నీరజ, రమేష్ బాబు, యాదగిరి, దస్తగిరి, రమాదేవి, సౌందర్య, రషీద్, మహేష్, శ్రీకాంత్, సంజయ్, వినోద్, భీమన్నా జయంత్, సత్య సాయి తదితరులు పాల్గొన్నారు. తెలంగాణ రాష్ట్ర జనాభాలో 1.3 కోట్ల మంది బిసీలే ఉన్నారని అంతేకాకుండా ఉమ్మడి ఖమ్మం జిల్లా నియోజకవర్గా వారికి అత్యధికంగా బిసిలలో యాదవులు ఉన్నారని, వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో ఖమ్మం పార్లమెంట్ సీటును యాదవులకు కాంగ్రెస్‌పార్టీనే నమ్ముకొని పనిచేస్తున్న నాగసీతారాములుకు కేటాయించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ సంఘం మండల కార్యదర్శి పోతుమర్తి కొమరయ్య, ఎంపిటిసి ఉండ్రాతి రవి, పాండురంగాపురం గ్రామ అధ్యక్షులు మన్నెం రాంబాబు, జక్కుల వెంకటేశ్వర్లు, గుండాల వెంకటనారాయణ, రెడ్డిబోయిన సతీష్, కూరకుల వెంకన్న, కోడి లింగయ్య, మారుతి శ్రీను తదితరులు పాల్గొన్నారు.



# సింగరేణి అభివృద్ధిలో అధికారులది కీలక పాత్ర

**కార్మికులను చైతన్యపర్చండి – సింగరేణిని అగ్రస్థానంలో నిలపండి –సంస్థ చైర్మన్ ఎండి ఎన్. బలరామ్**



కొత్తగూడెం సింగరేణి ,సూర్య (మేజర్ న్యూస్)– సింగరేణి సంస్థ అభివృద్ధిలో కార్మికులతో పాటు అధికారులది అత్యంత కీలకమైన పాత్రని, సంస్థ స్థితిగతులను కార్మికులకు వివరిస్తూ సంస్థ పురోభివృద్ధికి మరింత అంకితభావంతో పని చేయాలని సింగరేణి సంస్థ చైర్మన్ మరియు ఎండి శ్రీ ఎన్.బలరామ్ అధికారులను కోరారు. హైదరాబాద్ సింగరేణి భవన్ లో బుధవారం ఉదయం తనతో సమావేశమైన సింగరేణి వ్యాప్త అధికారుల సంఘం (కోల్ మైన్స్ ఆఫీసర్స్ అసోసియేషన్ ఆఫ్ ఇండియా) నాయకులతో ఆయన మాట్లాడారు. నేటి పోటీ మార్కెట్లో సింగరేణి సంస్థ నిలదొక్కుకోవాలంటే ఉత్పాదకత మరింత పెరగాలని, దీనికోసం ప్రతి అధికారి, కార్మికుడు పూర్తి పని గంటలు సద్వినియోగం చేయాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా అధికారులు ఉద్యోగులను చైతన్య పరుస్తూ ముందుకు నడపాలన్నారు, ఈ సందర్భంగా ఆయన కంపెనీ ఉత్పత్తి వ్యయం, బొగ్గు అమ్మకం, ప్రస్తుతం కంపెనీ ఎదుర్కొంటున్న ఆర్థిక పరిస్థితులు వంటివి కూలకషం గా వివరించారు. సంస్థను అభివృద్ధి పథంలో నడపాలంటే ఇంకా చేపట్టాల్సిన నిర్మాణాత్మక చర్యలు సూచించాలని ఆయన అధికారులు కోరారు. కంపెనీకి సంబంధించిన అన్ని విషయాలు ప్రతి కార్మికుడికి తెలియాలన్న ఉద్దేశంతో మల్టీ డిపార్ట్మెంట్ టీమ్ లను ఏర్పాటు చేసి ప్రతి గని కి పంపిస్తున్నామని, వీటిని మరింత విస్తృత పరచాల్సిన అవసరం ఉందన్నారు. కంపెనీని లాభదాయకంగా నడిపిస్తే కార్మికులతో పాటు అధికారులకు కూడా తగిన విధంగా ప్రోత్సాహకాలు ఇవ్వటానికి సిద్ధంగా ఉన్నామని తెలిపారు. అధికారుల సంఘం నూతన అధ్యక్షులు లక్ష్మీపతి గౌడ్, జనరల్ సెక్రెటరీ పెద్దినరసింహులు సారధ్యంలో 12 ఏరియాలో అధికారుల సంఘం కమిటీల నాయకులు చైర్మన్ ను ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా లక్ష్మీపతి గౌడ్ మాట్లాడుతూ సింగరేణి సంస్థలో ముఖ్యమైన మూడు డైరెక్టర్ పోస్టులలో పని చేసిన అపార అనుభవంతోపాటు కార్మికులతో కలిసిపోయి వారి కష్టసుఖాలు ఎదిగిన వ్యక్తిగా ఉన్నఎన్.బలరామ్ ను సంస్థ చైర్మన్, ఎండిగా రాష్ట్ర ప్రభుత్వం నియమించడం ఎంతో హర్షించదగిన విషయం అన్నారు. ఆయన సారథ్యంలో కంపెనీ మరెంతగానో అభివృద్ధి చెంది, దేశంలో అగ్రస్థానంలో నిలుస్తుందన్నారు సంస్థ కోసం 24 గంటలు పని చేసే అధికారులకు కూడా తగిన ప్రోత్సాహం కల్పించాలని విజ్ఞప్తి చేశారు. అధికారులకు ఉచిత లాప్టాప్ లు అందజేయాలని, ఉన్నత చదువులు చదివే అధికారుల పిల్లలకు కార్మికులకు మాదిరిగానే ఫ్లీజ్ రియంబర్స్మెంట్ చేయాలని విజ్ఞప్తి చేయగా చైర్మన్ ఈ అంశాలపై పరిశీలించి తగునిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. ఈ సమావేశంలో జనరల్ మేనేజర్ కోఆర్డినేషన్ ఎం.సురేష్ తో పాటు ఇతర అధికారులు పాల్గొన్నారు. సింగరేణి స్థాయి అధికారుల సంఘం ఉపాధ్యక్షులు పొనుగోటి శ్రీనివాస్, పి రాజీవ్ కుమార్, సహాయ కార్యదర్శులు ఆర్ కిరణ్ రాజ్ కుమార్, సిహెచ్ రాజగోపాల్, కోశాధికారి ఇ .నరేష్, సహాయ కార్యదర్శి బి.రాజగోపాల్ అన్ని ఏరియాలో సంఘం అధ్యక్ష కార్యదర్శులు నాయకులు పాల్గొన్నారు.

# మేలుజాతి దూడల ప్రదర్శన





పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)– ఐ టి సి, బంగారు భవిష్యత్ ప్రోగ్రాం ద్వారా బైఫ్ స్వచ్ఛంద సంస్థ వారు పాండురంగపురం గ్రామంలో మేలు జాతి దూడల ప్రదర్శన నిర్వహించి, పశు కృత్రిమ గర్భధారణ కార్యక్రమం వలన కలగే లాభాలను, పాడి పశువుల పెంపకం, మేలైన యాజమాన్య పద్దతులను పాడి రైతులకు అవగాహన కలిగించారు. ఐటీసీ బంగారు భవిష్యత్ సాగర్,బైఫ్ సంస్థ తెలంగాణ రాష్ట్ర ముఖ్య అధికారి. గోపాల్ రెడ్డి లు ఈ సమావేశ ప్రారంభకులగా హాజరయ్యారు. సాగర్ మాట్లాడుతూ ఐటీసీ ద్వారా చేపట్టుచున్న కార్యక్రమాలన ప్రజలు ఉపయోగించుకుని ఆర్థికంగా ఎదగాలని చెప్పారు. గోపాల్ రెడ్డి మాట్లాడుతూ పశు కృత్రిమ గర్భదారణ ద్వారా రైతు ఇంటి ముంగిటనే అధిక పాలచారను కలిగిన దూడలు పుట్టి పాడి రైతులు లాభాలు పొందవచ్చని చెప్పారు. పాడి రైతులు పశుగ్రాసాలు పెంచుకోవడం ద్వారా పాల దిగుబడిని పెంచుకోవచ్చని చెప్పారు. ఈ కార్యక్రమం లో డాక్టర్ . మీరజీ, హేమంత్, సదయ్య, (క్షేత్ర అధికారి),క్రాంతికుమార్ టెక్నిషియన్ , పాడిరైతులు పాల్గొన్నారు.

# మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో బట్టలు పంపిణీ

**–వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య**

కొత్తగూడెం అర్బన్,సూర్య (మేజర్ న్యూస్) – మున్సిపాలిటీ పరిధిగిలోని పంజాబ్ గడ్డ ఎనిమిదో వార్డులో ఉన్న మాతా శిశు ఆరోగ్య కేంద్రంలో నైటీలను ప్రభుత్వ ఆస్పటల్ సూపర్డెంట్ లక్ష్మణ్ రావు, వార్డు కౌన్సిలర్ కంచర్ల జమలయ్య బట్టలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఈ నెల 8వ తారీఖు మహిళా దినోత్సవ సందర్భంగా బాలింతలకు గర్భిణీ స్త్రీలకు బట్టలు జీవి మాల్ వారి సహకారంతో గుర్రం ముత్తయ్య జ్ఞాపకార్థం , కంచర్ల విజయ వాణి ట్రస్టు వారి సహకారంతో అందజేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మాతా శిశు ఆస్పటల్ ఆర్ ఎం ఓ భుఖ్య వీరబాబు, సిపిఐ నాయకులు కొత్తూరు రవి హాస్పటల్ సిబ్బంది పాల్గొన్నారు.



# బార్ అసోసియేషన్ సమస్యలను పరిష్కరించండి

**–ఎమ్మెల్యే కు వినతిపత్రం అందజేత**



కొత్తగూడెం ,సూర్య (మేజర్ న్యూస్) – ప్రభుత్వ పరిధిలో ఉన్న నూతన కోర్టు భవనాల నిర్మాణం, కొత్తగూడెంలో ఎస్.సి. ఎస్.టి., లేబర్ , ఫ్యామిలీ కోర్టుల స్థాపన, తదితర అంశాలను ప్రభుత్వం దృష్టికి తీసుకెల్లి పరిష్కారం చేయాల్సిందిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు కోరారు. దీనిలో భాగంగా హై కోర్టు న్యాయమూర్తికి సమర్పించిన వినతిపత్రం ప్రతిని ఎమ్మెల్యే బార్ అసోసియేషన్ తరపున అందచేసారు. ఈ సందర్బంగా ఎమ్మెల్యే స్పందిస్తూ కోర్టు సమస్యల పరిష్కారానికి సహకరిస్తానని, సరి అయిన ప్రతిపాదనలతో వస్తే కోర్టు అభివృద్ధికి తన పూర్తి సహకారం అందిస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో కొత్తగూడెం బార్ అసోసియేషన్ అధ్యక్షుడు రమేష్ కుమార్ మక్కడ్, న్యాయవాది మరియు మాజీ కౌన్సిలర్ మునిగడప వెంకటేశ్వర్లు, ఐ ఏ ఎల్ జిల్లా ప్రధాన కార్యదర్శి భాగ%శీ% మాధవరావు, న్యాయశ్రీ మెండు రాజమల్లు, న్యాయవాది ఆళ్ల ప్రసాద్ లు పాల్గొన్నారు.

# మధ్యాహ్నభోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

**అశ్వారావుపేట, సూర్య (మేజర్ న్యూస్)–**

మధ్యాహ్న భోజన కార్మికులకు బకాయి వేతనాలు, వంట, గుడ్లు బిల్లులు వెంటనే చెల్లించాలని, సమస్యలు పరిష్కరించాలని కోరుతూ స్థానిక ఎంఇఓ కార్యాలయంలో సమస్యలతో కూడిన వినతి పత్రాన్ని బుధవారం అందజేశారు. ఈ సందర్భంగా సిఐటియు జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ వంట కార్మికులు అనేక ఇబ్బందులు పడి, బయట వడ్డీలకు అప్పులు తెచ్చి వంట చేస్తున్నప్పటికి సకాలంలో బిల్లులు చెల్లించని కారణంగా అనేక ఇబ్బందులు పడుతున్నారని అన్నారు. నెలలు తరబడి బిల్లులు బకాయి పడుతున్న కారణంగా మా బిల్లులు విడుదల చేయండి అని సంబంధిత అధికారులకు ఎన్నిసార్లు విన్నవించినా సమస్య పరిష్కారం కావడం లేదని అన్నారు. వంట బిల్లులు గుడ్లు బిల్లులు వేతనాలు బిల్లులు వెంటనే విడుదల చేయాలని ఈ నెల 11 నుంచి నిరవధిక సమ్మెకు వెళ్తున్నామని ఎంఇఓ కార్యాలయంలో సమ్మె నోటీసు ఇచ్చామని అన్నారు. ఈ కార్యక్రమంలో మధ్యాహ్న భోజనం మండల అధ్యక్షురాలు నన్ని యామిని, నాగ దుర్గ, సీత దశమి దేవి, వెంకమ్మ, సత్యవతి లీల తదితరులు పాల్గొన్నారు.



# రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**-జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అలా.**
**-వర్చువల్ విధానంలో నిర్వహించిన ప్రారంభ కార్యక్రమం**
**- పాల్గొన్న జిల్లా కలెక్టర్**




కొత్తగూడెం,సూర్య (మేజర్ న్యూస్)- ఆధునిక సాంకేతికత పరిజ్ఞానం రైతుల ముంగిట అందిస్తూ తక్కువ పెట్టుబడితో అధిక లాభాలు రైతులకు అందించేందుకు ప్రభుత్వం చేపట్టిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని ఆమె అన్నారు.బుధవారం జిల్లా కలెక్టర్ రైతు వేదిక వద్ద వర్చువల్ విధానంలో నిర్వహించిన రైతు నేస్తం ప్రారంభోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రతి అసెంబ్లీ నియోజక వర్గం పరిధిలో ఒక రైతు వేదిక వద్ద వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థ ఏర్పాటు చేసి డిజిటల్ ప్లాట్ ఫారం ద్వారా శాస్త్ర సాంకేతిక పరిజ్ఞానం రైతుల ముంగిట అందించే రైతు నేస్తం కార్యక్రమాన్ని రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టివిక్రమార్క, రాష్ట్ర వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు వర్చువల్ విధానం ద్వారా ప్రారంభించారు. ఈ సందర్భంగా సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ రైతు సమస్యలను క్షేత్ర స్థాయిలో తెలుసుకుంటూ వారి సమస్యలకు పరిష్కారం చూపేందుకు వ్యవసాయ శాఖ ఆధ్వర్యంలో వినూత్న రీతిలో రైతు నేస్తం కార్యక్రమాన్ని ప్రారంభించామని అన్నారు. పంట వేసే సమయంలో రైతులకు వచ్చే సమస్యలను దృష్టిలో పెట్టుకుని వారికి తగిన సలహాలు, సూచనలు అందించడం జరుగుతుందని తెలిపారు. శాస్త్రవేత్తలు, అధికారులు, రైతుల మధ్య ప్రత్యక్ష పరస్పర విషయ మార్పిడికి రైతు వేదికలలో ఏర్పాటు చేసిన వీడియో కాన్ఫరెన్స్ వ్యవస్థతో జూమ్, యూట్యూబ్ లైవ్ ద్వారా లింక్ చేయడం జరుగుతుందని తెలిపారు.శాస్త్రవేత్తలు రైతులతో క్షేత్రస్థాయి సమస్యలపై ముఖాముఖిగా చర్చించి, అవసరమైన సలహాలు అందిస్తారని, ముందస్తుగా రాష్ట్రవ్యాప్తంగా 110 రైతు వేదికలలో ఈ వ్యవస్థ ఏర్పాటు చేశామని, దశలవారీగా ప్రతి రైతు వేదికలో ఈ వ్యవస్థ తీసుకొని వస్తామని సీఎం తెలిపారు.రైతుల పొలాలు దున్నడం నుంచి పంట చేతికి వచ్చి మార్కెటింగ్ చేసే వరకు ప్రతి దశలో రైతులకు సహకారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని, రైతులకు లాభసాటి ధరలు లభించేలా చూస్తుందని అన్నారు. రైతు భరోసా, రుణమాఫీ, విత్తనాలు అందుబాటులోకి తీసుకురావడం, ఐకెపి సెంటర్ల ద్వారా పంట కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. తెలంగాణ నేలలపై దాదాపు 26 రకాల పంటలు సాగు చేసుకునే అవకాశం ఉందని, వరి, పత్తి, మిర్చి వంటి పంటలకు పరిమితం కాకుండా ఇతర పంటల సాగుపై రైతులు దృష్టి సారించాలని, పంట మార్పిడి విధానాన్ని అమలు చేయాలని, తక్కువ పెట్టుబడితో రైతులకు అధిక లాభాలు వచ్చేలా అవసరమైన సహకారం అందించేందుకు రైతు నేస్తం కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. రైతుల కోసం ప్రభుత్వం పంటల భీమా పథకాన్ని తీసుకొని వస్తుందని, కరువు, వరద వంటి పరిస్థితులలో పంట నష్టం జరగకుండా పంటల భీమా పథకం ఉపయోగపడుతుందని అన్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంకల మాట్లాడుతూ ప్రభుత్వం ఏర్పాటు చేసిన రైతు నేస్తం కార్యక్రమాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలని, రైతులు సాగు చేసే ప్రతి దశలో తమ ప్రభుత్వం అండగా ఉంటుందని, రైతులకు అవసరమైన సాంకేతిక శాస్త్ర పరిజ్ఞానం ఎప్పటికప్పుడు అందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో డి ఆర్ డి ఓ విద్యాచందన,జిల్లా వ్యవసాయ శాఖ అధికారి బాబు రావు , డిసిఎంఎస్ కే శ్రీనివాసరావు, కొత్తగూడెం సొసైటీ చైర్మన్ ఎం హనుమంతరావు, వ్యవసాయ శాఖ ఏ. ఈ. ఓ లు, ఏ. ఓ లు, సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.




---

# ధరణి స్పెషల్ డ్రైవ్ ను పరిశీలించిన కలెక్టర్ ప్రియాంక అల.



పాల్వంచ,సూర్య (మేజర్ న్యూస్)-పాల్వంచ మండల కేంద్రంలోని తహసిల్దార్ కార్యాలయంలో కొనసాగుతున్న ధరణి స్పెషల్ డ్రైవ్ కార్యక్రమాన్ని బుధవారం జిల్లా కలెక్టర్ డాక్టర్ ప్రియాంక అల ఆకస్మిక తనిఖీ చేసారు . ఇప్పటివరకు రైతుల నుంచి ఎన్ని దరఖాస్తులు వచ్చాయని ఆరా తీశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ పెండింగ్ లో ఉన్న దరఖాస్తులను పరిష్కరించేందుకు రెవెన్యూ అధికారులు బృందాలుగా ఏర్పడి ఈనెల తొమ్మిదో తారీఖు వరకు చేపడుతున్న స్పెషల్ డ్రైవ్ లో ఆర్డీవోలు తాసిల్దారులు, ప్రత్యేకశ్రద్ధతో తమ తమ కార్యాలయాల్లో ధరణి సమస్యలను పరిష్కరించాలని తెలిపారు.పాల్వంచ మండలంలో భూమి వివరాలు, సర్వే నంబర్లు, పేర్లు, పాస్ పుస్తకాలలో తప్పులపై ఆరా తీశారు.ఈ స్పెషల్ డ్రైవ్లో భాగంగా అన్ని దరఖాస్తులను పరిష్కరించాలి. ఒక్కటి కూడా పెండింగ్లో ఉండకుండా త్వరితగతిన చర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆర్డీవో మధు మరియు తాసిల్దార్ వివేక్ ను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో డిప్యూటీ తాసిల్దార్, రెవెన్యూ ఇన్స్పెక్టర్, సర్వేయర్లు, తదితరులు పాల్గొన్నారు.

---

# మొరంపొడి పుల్లారావు మృతి సిపిఎం పార్టీకి తీరంలోటు

**-సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య**



కొత్తగూడెం సింగరేణి,సూర్య (మేజర్ న్యూస్)-మొరంపొడి పుల్లారావు మృతి సిపిఎం పార్టీకి తీరంలోటని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్య అన్నారు. నిజాయితీకి నిలవటం గా మార్క్సిస్టు పార్టీ క్రమశిక్షణ కార్యకర్తగా ,నాయకుడిగా, ఉద్యమకారుడిగా, కొనసాగుతున్నటువంటి మోరంపూడి పుల్లారావు( 70 సం.) బుధవారం సాయంత్రం ఐదు గంటలకి అనారోగ్యంతో మరణించడం జరిగిందని తెలిపారు.అయన మరణ వార్త వినగానే ఉమ్మడి ఖమ్మం జిల్లా సిపిఎం పార్టీ శ్రేణులు దిగ్భ్రాంతికి గురైనటువంటి సంఘటన నేడు నెలకొని ఉంది.గురువారం సత్తుపల్లి లో సిద్దారం రోడ్డులో గల అయన స్వగృహం నందు సంతాప సభ ఉంటుందని సీపీఎం జిల్లా కార్యదర్శి అన్నవరపు కనకయ్యతెలిపారు . అనంతరం పార్టీ కార్యాలయం వరకు అంతిమయాత్ర కొనసాగుతుందని, యాత్ర ముగింపు అయ్యాక మొరంపొడి పుల్లారావు భౌతిక కాయాన్ని మెడికల్ కాలేజీకి అప్పగిస్తున్నట్లు కుటుంబ సభ్యులు ,పార్టీ నాయకులు తెలిపారు అంతిమయాత్రలో ఉమ్మడి ఖమ్మం జిల్లా ప్రముఖులు సిపిఎం పార్టీ శ్రేణులు అభ్యుదయవాదులు అన్ని రంగాల ప్రజలు పాల్గొని అంతిమ యాత్రలో పాల్గొనవలసిందిగా కనకయ్య కోరారు.

# గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను అడ్డుకున్న గ్రామస్తులు



చింతకాని సూర్య మేజర్ న్యూస్: ఖమ్మం అర్బన్ మండల పరిధిలోని ద్వంశల పురం గ్రామం వద్ద నిర్మిస్తున్న గ్రీన్ ఫీల్డ్ హైవే నిర్మాణ పనులను రామకృష్ణాపురం ద్వంసలపురం గ్రామస్తులు బుధవారం నాడు అడ్డుకున్నారు. దంశలపురం వద్ద గ్రీన్ ఫీల్డ్ హైవేకు విజయవాడ ఖమ్మం రోడ్లకు ఎగ్జిట్ పాయింట్ ఇవ్వాలని గత కొంతకాలంగా రామకృష్ణాపురం తదితర గ్రామాల ప్రజలు గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులతో పోరాటానికి దిగారు . ఈ క్రమంలో గ్రీన్ ఫీల్డ్ హైవే అధికారులు నిర్మాణ పనులను తాత్కాలికంగా నిలిపివేశారు. ఈ విషయాన్ని సంబంధిత నిర్వాహకులు నేషనల్ హైవే అథారిటీ అధికారులకు విన్నవించారు. అయినప్పటికీ నేషనల్ హైవే అధికారులు స్థానికుల విన్నపాన్ని పట్టించుకోకుండా నిర్లక్ష్యంగా నిస్సిగ్గుగా సదరు ప్రాంత ప్రజలకు అన్యాయం చేసే విధంగా బుధవారం నాడు యదేచిగా నిర్మాణ పనులను ప్రారంభించారు. ఈ విషయాన్ని తెలుసుకున్న రామకృష్ణాపురం గ్రామస్తులు కురుగుంట్ల రవీందర్ రెడ్డి, పిన్నెల్లి శ్రీనివాస్, వాకా సీతారాం రెడ్డి నేతృత్వంలో సుమారు వందమంది రామకృష్ణాపురం గ్రామస్తులు గ్రీన్ఫీల్డ్ అయిపోయింది నిర్మాణ పనులను అడ్డుకొని నిరసన తెలిపారు.

## అభివృద్ధి పనులకు శంకుస్థాపన......



చింతకాని సూర్య మేజర్ న్యూస్:- మండలం పరిధిలోని చిన్న మండవ గ్రామంలో మధిర నియోజకవర్గ శాసన సభ్యులు తెలంగాణ రాష్ట్ర డిప్యూటీ సీఎం విద్యుత్, ఆర్థిక శాఖ మంత్రివర్యులు మల్లు భట్టి విక్రమార్క ద్వారా మంజూరైన 9 లక్షల రూపాయల ఎన్.ఆర్.ఈ.జీ.ఎస్ నిధులతో.. చింతకాని ఎంపీపీ కోపూరి పూర్ణయ్య,పంచాయతీ సెక్రెటరీ పురుషోత్తం.సీసీ రోడ్లకు శంకుస్థాపన చేయడం జరిగింది. అనంతరం గ్రామంలో ఇటీవల నూతనంగా నిర్మించిన పల్లె దవాఖానాలను ఆయన తనిఖీ చేశారు. ఈ కార్యక్రమం లో...చింతకాని మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అంబటి వెంకటేశ్వర్లు, కిసాన్ సెల్ అధ్యక్షుల కొప్పుల గోవిందరావు, నారపోగు కొండలరావు, గ్రామ కాంగ్రెస్ అధ్యక్షులు పచ్చగాని వెంకటరాముల్ , సిపిఐ నాయకులు తుపాకుల లక్ష్మీ నారాయణ, చేపల సొసైటీ ప్రెసిడెంట్ తుపాకుల సైదులు, వలపట్ల రమేష్, మొగిలి వెంకటేశ్వర్లు, పచ్చగాని సతీష్, ఆత్మకూరు రవికుమార్, బండి అప్పారావు, అర్వికొట్ల ఏసోబు,చిన్న మండవ గ్రామ ప్రజలు తదితరులు పాల్గొన్నారు.

# మేకల రామకృష్ణకు నివాళి..



కొణిజర్ల సూర్య (మేజర్ న్యూస్) తనికెళ్ళ గ్రామానికి చెందిన మేకల రామకృష్ణ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిన విషయం విధాతమే. బుధవారం నిర్వహించిన ఆయన దశ దిన కార్యక్రమానికి కాంగ్రెస్ పార్టీకి చెందిన నాయకులు ఆత్మకమిటి చైర్మన్ కోసూరి. శ్రీను,మండలాధ్యక్షులు వడ్డే.నారాయణరావు,ఎంపిటిసి సభ్యులు గుండ్ల.కొటేశ్వరావు పాల్గొని రామకృష్ణ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం కుటుంబ సభ్యులను ఓదార్చారు. ఈ దశదిన కార్యకర్మంలో మాజీ సర్పంచ్ చింతనిప్పు.నరసింహారావు,సవల్ల.ముత్తయ్య, రొంటే.వెంకన్న, నల్లమోతు.లక్ష్మయ్య,అంగిరిక.ఆదినారాయణ,సామాజిక సేవ కార్యకర్త,పగడాల.నగేష్,రెడ్డి,వీరభద్రం పాల్గొన్నారు.

# ప్రభుత్వ పాలనలో ప్రజలకు అనేక మేలులు రేగూరి

**-గృహజ్యోతి జీరో కరెంటు బిల్లును ప్రారంభించి**

**-సిసి రోడ్లకు శంకుస్థాపన చేసిన**

**-ఎంపిటిసి రేగూరి వాసవి**



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్ మండల పరిధిలోని ఆచార్లగూడం గ్రామంలో రాష్ట్ర ప్రభుత్వం ఏర్పాటు చేసిన గృహజ్యోతి జీరో కరెంటు బిల్లును,ఉపాధి హామీ పథకం ఎంజి ఎన్ఆర్ఇజిఎస్ నిధుల ద్వారా 28 లక్షల రూపాయల సిమెంట్ రోడ్లు శంకుస్థాపన చేసి ప్రారంభించిన ఎంపీటీసీ రేగూరి వాసవి. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ప్రభుత్వ ప్రజా పాలనలో రాబోయే కాలంలో అనేక మేలులు జరుగుతాయని అన్నారు. గ్రామ పంచాయతీల అభివృద్ధి ధ్యేయంగా పనిచేస్తుందని అన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో ప్రజలకు అనేక మేలులు రాబోయే కాలంలో జరుగుతాయని



అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి బైరం దినేష్ కుమార్,మాజీ ఎంపీపీ చిర్రా లక్ష్మమ్మ, మాజీ సర్పంచ్ రేగూరి శ్రవణ్ కుమార్,మాజీ ఉపసర్పంచ్ మాగం సైదులు,మాజీ వార్డ్ మెంబర్స్ మారుతి గోపి, లిక్కిమల్లేశం,లిక్కి మద్దిరాజు,కొలికపొంగు సీతారాములు, పులిమి వీరారెడ్డి,గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయస్సే ప్రభుత్వ లక్ష్యం.....

**-రైతు నేస్తం ప్రారంభం...**

కూసుమంచి సూర్య మేజర్ న్యూస్... మంగళవారం వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులను ఉద్దేశించి తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి రైతు నేస్తం కార్యక్రమాన్ని ఘనంగా ప్రారంభించారు . అనంతరం వారు సీఎం మాట్లాడుతూ, రైతులకు సాంకేతిక సలహాలు, సూచనలు, ఇవ్వటానికి వీడియో కాన్ఫరెన్స్ ఫెసిలిటీ చాలా ఉపయోగపడుతుందని, తెలిపారు. అందులో భాగంగా రైతులకు, అధికారులు, శాస్త్రవేత్తలు ,ఎప్పటికప్పుడు అందుబాటులో ఉండి సూచనలు చేయడం ద్వారా నాణ్యమైన అధిక దిగుబడి సాధించవచ్చునని వారు తెలిపారు. ఈ సంవత్సరం పంటల భీమా కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నట్టు తెలిపారు. ఉపముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ, ఈ వీడియో కాన్ఫెన్సింగ్ రైతు వేదికలలో ఏర్పాటు చేయటం శుభపరిణామం అని తెలిపారు .వ్యవసాయ యాంత్రి కరణ రైతుబంధు, రైతు బీమా, లాంటి పథకాలను అమలు చేస్తూ, ప్రభుత్వం రైతులకు అండగా ఉంటుందని, తెలిపారు. వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు మాట్లాడుతూ, రైతు వేదికలలో ప్రస్తుతం 110 రైతు వేదికలలో ఈ యొక్క వీడియో కాన్ఫరెన్స్ ఏర్పాటు చేసినట్టు వచ్చే ఉగాది కల్లా అన్ని రైతు వేదికలలో వీడియో కాన్ఫెన్సింగ్ ఫెసిలిటీని ఏర్పాటు చేస్తామని తెలిపారు. అలాగే వివిధ ప్రాంతాలలో ఉన్న రైతులతో మాట్లాడి వారు చేస్తున్నటువంటి ఆధునిక వ్యవసాయ పద్ధతుల గురించి అడిగి తెలుసుకున్నారు. ఆర్గానిక్ ఫార్మింగ్





లో వ్యవసాయం చేసే రైతులకు గిట్టుబాటు ధర కల్పించే విధంగా చర్యలు తీసుకుంటామని, వారు తెలిపారు .ఈ కార్యక్రమంలో మంత్రులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి , జూపల్లి కృష్ణారావు , ఎమ్మెల్యేలు, వ్యవసాయ ముఖ్య కార్యదర్శి రఘునందన్రావు, వ్యవసాయ శాఖ డైరెక్టర్ గోపి, జిల్లా కలెక్టర్లు, జిల్లా వ్యవసాయ అధికారులు, వ్యవసాయ శాఖ సహాయ సంచాలకులు, విజయ్ చంద్ర వ్యవసాయ అధికారి రామడుగు వ్యవసాయ విస్తరణ అధికారులు, అధిక సంఖ్యలో రైతులు పాల్గొన్నారు.

# కొల్లి ఫౌండేషన్‌ను ప్రారంభించిన -పువ్వాళ్ళ దుర్గాప్రసాద్

వైరాసూర్యమేజర్ న్యూస్:ు విద్యార్థులు ఉన్నత చదువులు చదివి దేశ అభివృద్ధికి పాటుపడాలని జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ అన్నారు. వైరా సోషల్ వెల్ఫేర్ గురుకుల పాఠశాలలో పూర్వ విద్యార్థిని కల్పన చౌదరి ఆధ్వర్యంలో ఏర్పాటుచేసిన కొల్లి ఫౌండేషన్ను జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు పువ్వాళ దుర్గాప్రసాద్ మున్సిపల్ చైర్మన్ జైపాల్ ప్రారంభించారు ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యార్థులు ఉన్నత చదువులు అభ్యసించి దేశ అభివృద్ధికి పాటుపడాలని కోరారు. విద్యార్థులను మంచి పౌరులుగా తీర్చిదిద్దటమే కొల్లి ఫౌండేషన్ లక్ష్యం అని అన్నారు నేటి సమాజంలో చదువు ఎంతో విలువైనదని విద్య ద్వారానే ఎంతటి లక్ష్యాన్ని అయినా సాధించవచ్చు అని అన్నారు కొల్లి ఫౌండేషన్ ఆధ్వర్యంలో విద్యార్థులకు ఉన్నత చదువులు స్కిల్ డెవలప్మెంట్ పై అవగాహన సదస్సులు ఏర్పాటు చేస్తామని సంస్థ నిర్వాహకరాలు కొల్లి కల్పన చౌదరి తెలిపారు తను చదువుకున్న పాఠశాలలో పూర్వ విద్యార్థిగా తమ సంస్థను ప్రారంభించడం ఆనందంగా ఉందని అన్నారు విద్యార్థులు ఉన్నత లక్ష్యాలను ఎంచుకోవాలని కోరారు ఈ







కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ జయపాల్ పాఠశాల ప్రిన్సిపాల్ విజయ కుమారి సంస్థ వ్యవస్థాపక అధ్యక్షురాలు కల్పనా చౌదరి కార్యవర్గ సభ్యులు మూడు సురేష్ సత్యం కాంగ్రెస్ పార్టీ నాయకులు నూతి సత్యనారాయణ వడ్డే నారాయణరావు సేలం వెంకట నర్సిరెడ్డి. బత్తుల గీత. ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## ఈనెల 12 హైదరాబాద్‌లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయండి

### -తెలంగాణ ఉద్యమకారుల ఫోరం ఖమ్మం జిల్లా మహిళా నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి



ఖమ్మం సూర్య న్యూస్:
తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు చీమ శ్రీనివాసరావు ఆదేశాను సారం , రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోతు జ్యోతి రెడ్డి పిలుపుమేరకు ఈనెల 12 హైదరాబాద్ సుందరయ్య విజ్ఞాన భవనం లో జరిగే తెలంగాణ ఉద్యమకారుల ఫోరం విస్తృత స్థాయి సమావేశాన్ని జయప్రదం చేయాలని తెలంగాణ ఉద్యమకారుల ఫోరం మహిళా నాయకురాలు రెడ్డి బోయిన వరలక్ష్మి కోరారు . అలాగే ఉద్యమకారును గుర్తుంచుకొని మన ప్రియ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మొదటి ప్రసంగంలో కాంగ్రెస్ ప్రభుత్వం లో ఉద్యమకారులకు 250 గజాలు స్థలం ప్రకటించడం హర్షదాయకమన్నారు. ఈ కార్యక్ర మం లో కామన అనంత లక్ష్మి , ఉల్లంగి పద్య , నల్లా స్వరూపా , చౌడల పద్మవతి, మాలమూరి ధనలక్ష్మి మహిళా నాయకురాళు పాల్గొన్నారు.

## కేటీఆర్ సభను విజయవంతం చేయండి

### -సర్పంచుల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గండు సతీష్



నేలకొండపల్లి సూర్య మేజర్ న్యూస్
ఖమ్మం లో గురువారం జరగనున్న కేటీఆర్ సభ ను విజయవంతం చేయాలని సర్పంచ్ల సంఘం మండల మాజీ అధ్యక్షుడు గండు సతీష్ పిలుపుని చ్చారు. మండల కేంద్రంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో ఆయన మాట్లాడుతూ.... రాజ్యసభ సభ్యులుగా రెండో సారి అవకాశం కల్పించిన సందర్భంగా ఖమ్మం లో జరిగే కృతజ్ఞత సభ ను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ఈ సభ కు పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ హాజరవుతున్నట్లు పేర్కొన్నారు.కావునా మండలం నుంచి పెద్ద సంఖ్యలో తరలిరావాలని అన్నారు. ప్రజాప్రతినిధులు, పార్టీ అనుబంధ సంఘాల ప్రతినిధులు సాయంత్రం నాలుగు గంటలకు బైపాస్ రోడ్డు లోని గాయత్రి గ్రౌండ్ కు అధిక సంఖ్యలో వచ్చి విజయవంతం చేయాలని కోరారు.

## నేడు ఖమ్మంకు కేటీఆర్, నామ

### -పలు కార్యక్రమాల్లో పాల్గొననున్న ఎంపీ నామ





ఖమ్మం, మార్చి 06 :సూర్య మేజర్ న్యూస్
బీఆర్ఎస్ పార్టీ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు గురువారం పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రి కేటీఆర్ తో కలిసి ఖమ్మం నగరంలో విస్తృతంగా పర్యటించి పలు కార్యక్రమాల్లో పాల్గొంటారని ఎంపీ క్యాంప్ కార్యాలయం బుధవారం ఒక ప్రకటనలో తెలిపింది. ఉదయం 10 గంటలకు మామిళ్ల గూడెంలోని వీవీసీ ఫంక్షన్ హాలులో ఖమ్మం పార్లమెంట్ కు సంబంధించిన ఏడు నియోజకవర్గాల ముఖ్య కార్యకర్తల విస్తృతస్థాయి సమావేశంలో కేటీఆర్తో కలిసి నామ పాల్గొంటారు. అలాగే సాయం త్రం 4.30 గంటలకు ఖమ్మం బైపాస్ రోడ్ లోని గాయత్రి గ్రౌండ్ లో జరిగే రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర అభినందన , కృతజ్ఞత సభలోను, స్థానికంగా జరిగే పలు కార్యక్రమాల్లో నామ నాగేశ్వరరావు పాల్గొంటారు. కార్యక్రమాల్లో రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్ర , బండి పార్థసారధి రెడ్డి, ఎమ్మెల్సీ, జిల్లా బిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు తాతా మధుసూధన్, మాజీ మంత్రి పువ్వాడ అజయ్ కుమార్, అన్ని నియోజకవర్గాలకు చెందిన పార్టీ ప్రజాప్రతి నిధులు, నాయకులు కార్యకర్తలు హాజరయ్యే కార్యక్రమాల్లో పెద్ద ఎత్తున పాల్గొని విజయవంతం చేయాలని ఎంపీ క్యాంప్ కార్యాలయం కోరింది.

## సార్వత్రిక ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీని ఓడించండి

### - సి.పి. ఐ (ఎం.ఎల్)మాస్ లైన్
### -మూడు విప్లవ సంస్థల - సీపీఐ(ఎంఎల్) ప్రజాపంథా 3 రోజుల చారిత్రాత్మక ఐక్యతా సదస్సు,




ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)
గొప్ప తెలంగాణ సాయుధ పోరాటం (1946-51) నక్సల్బరీ తరహా విప్లవాత్మక ప్రజా పోరాటానికి కేంద్రమైన ఖమ్మంలో జరిగినసి .పి. ఐ.(ఎం.ఎల్) విప్లవాత్మక చొరవ పి.సి.సి సి.పి. ఐ (ఎం.ఎల్) విజయవంతంగా ముగిసింది.కొత్త పార్టీ సీపీఐ(ఎంఎల్) మాస్ లైన్ ఏకంగా అఖిల భారత శ్రామికవర్గ కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటుకు కృషి చేస్తామని, ఐక్యంగా పోరాడాలని, తక్షణ కర్తవ్యంగా అన్ని ఫాసిస్టు వ్యతిరేక శక్తులతో ఏకమై 2024 ఎన్నికల్లో ఫాసిస్ట్ బీజేపీ-ఆర్ఎస్ఎస్‌ను ఓడించాలని ప్రతిజ్ఞ చేసింది.ప్రతినిధులు కూలంకషంగా చర్చించిన తర్వాత ఈ మూడు పత్రాలు - కొత్త ప్రజాస్వామ్య విప్లవం, పార్టీ రాజ్యాంగం మరియు రాజకీయ తీర్మానం అనే మూడు పత్రాలను సమావేశం ఆమోదించింది. 21 మంది సభ్యుల సెంట్రల్ కమిటీ, 9-సభ్యుల పొలిట్‌బ్యూరో 3-సభ్యుల కంట్రోల్ కమీషన్ ఏకగ్రీవంగా ఎన్నికయ్యారు. కామ్రేడ్ ప్రదీప్ సింగ్ ఠాకూర్ (పశ్చిమ బెంగాల్) ప్రధాన కార్యదర్శిగా మరియు కామ్రేడ్ సుభాష్ దేబ్ (త్రిపుర) కామ్రేడ్ పోటు రంగారావు (తెలంగాణ) సంయుక్త కార్యదర్శులుగా ఎన్నికయ్యారు. కంట్రోల్ కమిషన్ చైర్మన్‌గా కామ్రేడ్ రాయల చంద్రశేఖర్ ఎన్నికయ్యారు. ఈ సమావేశం పలు తీర్మానాలను ఆమోదించింది: జియోనిస్ట్ ఇజ్రాయెల్ రాజ్యం ద్వారా జరిగిన మారణహోమ దురాక్రమణకు వ్యతిరేకంగా పాలస్తీనా ప్రజలతో కలిసి నిలబడాలని,మణిపూర్‌లో మెయిటీకి వ్యతిరేకంగా ఫాసిస్ట్ బిజెపి-ఆర్ఎస్ఎస్ పాలన ప్రాయోజిత హింసను ఖండించాలని,కామ్రేడ్ జి ఎన్ సాయిబాబా మరియు ఇతరులపై కేసును ముంబై కొట్టివేసిందని ఎక్స్‌ప్రెస్ బిగ్ రిలీఫ్ అని,అతను చాలా సంవత్సరాలుగా నిర్బంధించబడినందుకు భారత ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని హైకోర్టు డిమాండ్ చేశారు. భారతీయ సమాజం లోని శ్రామిక, కర్షకులు, అణగారిన వర్గాల ప్రజలందరి పోరాటాలకు అండగా నిలవాలని నిర్ణయించారు. వైజాగ్ స్టీల్ ప్లాంట్ స్థాపన కోసం తెలుగు ప్రజలు కూడా తమ ప్రాణాలను అర్పించిన ప్రైవేటీకరణను వ్యతిరేకించాలన్నారు. ఉపాఆఫ్పావంటి అన్ని క్రూరమైన చట్టాలను వ్యతిరేకించాలన్నారు. కొత్త పార్టీ, సి.పి. ఐ (ఎం.ఎల్)మాస్ లైన్ కేరళ, తమిళనాడు, కర్ణాటక, తెలంగాణ, ఆంధ్రప్రదేశ్, మహారాష్ట్ర, పంజాబ్, హర్యానా, ఢిల్లీ, ఉత్తరప్రదేశ్, బీహార్, జార?ండ్, అస్సాం, త్రిపుర, పశ్చిమ బెంగాల్ మరియు ఒడిశాలో కార్యవర్గాలను కలిగి ఉందన్నారు.

---

## విదేశీ విద్య కై అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకంలో దరఖాస్తులు ఆహ్వానం

### -కులాల అభివృద్ధి శాఖ ఉపసంచాలకులు కస్తాల సత్యనారాయణ



ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్)
2023-24 విద్యా సంవత్సరములో విదేశాలలో ఉన్నత విద్యను అభ్యసించడానికి రాష్ట్ర ప్రభుత్వం అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి ద్వారా అర్హులైన ఎస్సీ విద్యార్థులకు అందిస్తున్న ఆర్థిక సహాయం సద్వినియోగం చేసుకోవాలని షెడ్యూల్డ్ కులాల అభివృద్ధి శాఖ ఉప సంచాలకులు కస్తాల సత్యనారాయణ ఒక ప్రకటనలో తెలిపారు. అంబేద్కర్ ఓవర్సీస్ విద్యా నిధి పథకం ద్వారా యునైటెడ్ స్టేట్స్ ఆఫ్ అమెరికా, కెనడా, జర్మనీ ఫ్రాన్స్,యూకే, సింగపూర్ జపాన్ దక్షిణకొరియా ఆస్ట్రేలియా, న్యూజిలాండ్ మొదలైన దేశాలలోఅర్హత ఉంటుందన్నారు. ఈ పథకానికి దరఖాస్తు చేసుకునే విద్యార్థుల కుటుంబ వార్షిక ఆదాయము (తల్లిదండ్రుల , విద్యార్థి) రూ.5,00,000/-లకు మించరాదని, కుటుంబములో ఒక విద్యార్థినీ, విద్యార్థులకు మాత్రమే ఈ పథకము క్రింద అర్హులని పేర్కొన్నారు. పోస్ట్ గ్రాడ్యుయేషన్ కొరకు :- ఫౌండేషన్ డిగ్రీ ఇంజనీరింగ్ / మానేజ్మెంట్ / ప్యూర్ సైన్సెస్ / అగ్రికల్చర్ సైన్సెస్ / మెడిసిన్ మరియు నర్సింగ్ / సోషల్ సైన్సెస్ / హ్యూమానిటీస్ కోర్స్ లలో ఉతీర్ణత శాతం 60శాతం ఉండాలని, పి.హెచ్.డి కొరకు :- పి.జి ఇంజనీరింగ్ / మానేజ్మెంట్ / ప్యూర్ సైన్సెస్ / అగ్రికల్చర్ సైన్సెస్ / మెడిసిన్ మరియు నర్సింగ్ / సోషల్ సైన్సెస్ / హ్యూమానిటీస్ కోర్స్ లలో ఉతీర్ణత శాతం 60శాతం కలిగి ఉండాలన్నారు. టోఫెల్, ఇల్ట్స్,గ్రే,జీ.మ్యాట్, పి.టి.ఈ,లలో అర్హత సాధించాలని తెలిపారు. విద్యార్థి అర్హత కలిగిన విదేశాలలో గుర్తింపు పొందిన యూని వర్సిటీ నుండి అడ్మిషన్ పొంది ఉండాలని, తగిన పాస్ పోర్ట్ పొంది ఉండాలన్నారు. విద్యార్థి వయస్సు 35 మించరాదని హెచ్.టి.టి.పి. ఎస్/తెలంగాణ. సి.జీ.జీ.,జీ.ఓ.వి. ఐ.ఎన్ వెబ్ సైట్ లో ఈ నెల 31 వ తేదీ లోపు దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. ఆన్ లైన్ చేసుకున్న దరఖాస్తులను సంబంధిత ధృవపత్రములను జతపరిచి గెజిటెడ్ అధికారి తో ధృవీకరించి ఉప సంచాలకులు, జిల్లా షెడ్యూల్డ్ కులాల అభివృద్ధిశాఖ అధికారి వారి కార్యాలయము రూమ్ నెం. ఎస్-34, సెకండ్ ఫ్లోర్, సమీకృత జిల్లా కార్యాలయాల సముదాయం (కలెక్టరేట్) వి వి పాలెం, ఖమ్మం జిల్లా నందు సమర్పించాలని తెలిపారు.

---

## కేసీఆర్, కేటీఆర్, హరీష్ రావు లకు కుమారుడి వివాహా ఆహ్వాన పత్రిక

### -అందజేసిన ఎంపీ నామ నాగేశ్వరరావు

ఖమ్మం, మార్చి 06 : సూర్య (మేజర్ న్యూస్)
ఈ నెల 15వ తేదీన జరిగే తన రెండో కుమారుడు భవ్య తేజ - శేష మన్షో జ్యోతి ల వివాహానికి హాజరై, నూతన వధూవరులను ఆశీర్వదించాలని బీఆర్ఎస్ లోక్ సభా పక్ష నేత, ఖమ్మం పార్లమెంట్ సభ్యులు నామ నాగేశ్వరరావు బుధవారం హైదరాబాద్ లో మాజీ సీఎం కేసీఆర్, పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్, మాజీ మంత్రువర్యులు కేటీఆర్, తన్నీరు హరీష్ రావు లను వారి వారి స్వగృహాల్లో వ్యక్తిగతంగా కలిసి వివాహా మహోత్సవ పత్రికను అందజేసి, ఆహ్వానించారు. కుటుంబ సమేతంగా వచ్చి కొత్త జంటను దీవించాలని నామ నాగేశ్వరరావు ఈ సందర్భంగా వారిని కోరారు. నామ వెంట వారిద్దరి కుమారులు నామ పృధ్వీ తేజ, నామ భవ్య తేజ ఉన్నారు.







# అంబరాన్నింటిన త్రివేణి సంబరాలు































**ఖమ్మం (సూర్య బ్యూరో)** : నగరంలోని త్రివేణి పాఠశాలలో ఫన్ఫెస్ట్ పేరుతో జరిగిన పాఠశాల ఉత్సవాలు అంగరంగ వైభవంగా జరిగాయి ఈ ఉత్సవాల్లో విద్యార్థినీ విద్యార్థులు జానపద నృత్యాలు వన్ యాక్ట్ ప్లేలు సాంప్రదాయ నృత్యాలు స్కిట్లు ప్రదర్శించారు. ఈ కార్యక్రమానికి అతిథులుగా ప్రముఖ పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ కూరపాటి ప్రదీప్ కుమార్ గారు పాల్గొన్నారు ఈ సందర్భంగా డాక్టర్ మాట్లాడుతూ చిన్న పిల్లల్లో మానసిక ఎదుగుదల మరియు శారీరక ఎదుగుదల రెండిటిని సమన్వయం చేసుకుంటూ ఉంటేనే వారిలో వికాసం బావుంటుందని సరైన వికాసం జరగాలంటే పిల్లలకు మానసిక శ్రమతో పాటు శారీరక శ్రమ కూడా అవసరమని అది ఆటపాటల ద్వారా అందుతుందని అన్నారు విశిష్ట అతిథిగా పాల్గొన్న ప్రముఖ ఎండోక్రైనాలజిస్ట్ డాక్టర్ కావ్య చందు పసిపిల్లల ఎదుగుదలలో పోషకాహారం యొక్క పాత్ర ఎంతో ప్రముఖమైందని ఇటీవల కాలంలో ఆధునిక పోకడల కారణంగా పిల్లల ఆహారపు అలవాట్లు ఆహార పదార్థాలలో వచ్చిన మార్పులు కారణంగా సరైన ఆహారం అందక ఎదుగుదల లో సమస్యలు ఉన్నాయని వాటిని అధిగమించడం కోసం తల్లిదండ్రులు ప్రయత్నం చేయాలని ఆటపాటలు వినోద కార్యక్రమాలలో పాల్గొనడం వలన పిల్లల్లో మానసిక శారీరక దారుఢ్యం పెరుగుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ గొల్లపూడి జగదీష్ గారు పాల్గొని మాట్లాడుతూ త్రివేణి పాఠశాలలో విద్యార్థుల సర్వతోముకు అభివృద్ధి కోసం ఇలాంటి పండుగలు వేడుకలు జరపడం సర్వసాధారణమని అంతేకాక పాఠశాలలో విద్యార్థులకు విద్యావిషయక పరిజ్ఞానంతో పాటుగా జనరల్ అంశాలపై కూడా అవగాహన కల్పించడం కోసం అన్ని రకాల పండుగలు అన్ని రకాల ఉత్సవాలు వేడుకలు నిర్వహించడం జరుగుతుందని తద్వారా విద్యార్థుల్లో మానసిక పరిణితి పెరుగుదలకు తోడ్పాటునందిస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ డాక్టర్ రాజేంద్రప్రసాద్ మాట్లాడుతూ త్రివేంఢ్రీ పాఠశాల సాధించిన విజయాలు త్రివేణి పాఠశాల అధిగమించిన మైలురాళ్లను తల్లిదండ్రులకు వివరించారు విద్యార్థినీ విద్యార్థులు ప్రదర్శించిన సాంస్కృతిక కార్యక్రమాలు నృత్యాలు విచిత్ర వేషధారణలు నాటికలు నాటకాలు మొదలైనవి అందరిని ఆకట్టుకున్నాయి ఈ కార్యక్రమంలో పాఠశాల డైరెక్టర్ డాక్టర్ గొల్లపూడి వీరేంద్ర చౌదరి, కృష్ణవేణి త్రివేణి విద్యాసంస్థల డైరెక్టర్ యార్లగడ్డ వెంకటేశ్వరరావు పాఠశాల సి ఆర్ ఓ కాట్రగడ్డ మురళీకృష్ణ పాఠశాల వైస్ ప్రిన్సిపల్ స్వప్న ముస్తఫా అశోక్ క్యాంపస్ ఇంచార్జ్ చార్లెస్ సందీప్ మరియు ఉపాధ్యాయిని ఉపాధ్యాయులు పాల్గొన్నారు

## 58 వ డివిజన్ లో గృహ జ్యోతి పథకం లో జీరో బిల్లు అందజేత



**ఖమ్మం సూర్య (మేజర్ న్యూస్ )** తెలంగాణ రాష్ట్ర వ్యవసాయ, మార్కెటింగ్, కో-ఆపరేటివ్, చేనేత టెక్స్టైల్స్ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరావు ఆదేశాల మేరకు స్థానిక 58వ డివిజన్ లో తెలంగాణ ప్రజల సంక్షేమానికి కాంగ్రెస్ పార్టీ ఇస్తున్న ఆరు(6) గ్యారెంటీ హామీలు అమలులో భాగంగా "గృహజ్యోతి" పథకం కింద ప్రతి కుటుంబానికి 200 యూనిట్ల ఉచిత విద్యుత్ ను అమలు పరుస్తున్న జీరో(0) కరెంట్ బిల్లులపై అవగాహన కల్పిస్తూ విద్యుత్ సిబ్బందితో కలిసి డివిజన్ అధ్యక్షులు వాలబోయిన వెంకటేశ్వర్లు గడపగడపకు కలియ తిరుగుతూ ప్రజలకు అవగాహన కల్పించారు.ఈ కార్యక్రమంలో విద్యుత్ సిబ్బంది పవన్ తదితరులు పాల్గొన్నారు

## మహిళల కోసం నరేంద్ర మోడీ అనేక సంక్షేమ పథకాలు చేపట్టారు



### మరోసారి మోడీని ప్రధాన మంత్రిని చేయాలి

### బి.జే.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ

**ఖమ్మం,సూర్య (మేజర్ న్యూస్)** నారీశక్తి వందన్ అభియాన్ కార్యక్రమం నగరం లోని ఎం.ఎస్ కన్వెన్షన్ హాల్ నందు బిజెపి ఖమ్మం అసెంబ్లీ కన్వీనర్ అల్లిక అంజయ్య ఆధ్వర్యంలో జరిగింది . ప్రధానమంత్రి నరేంద్ర మోడీ డ్వాక్రా మహిళలను ఉద్దేశించి దేశవ్యాప్తంగా కోట్లాదిమంది మహిళలతో వర్చువల్ గా లైవ్ లో మాట్లాడటం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి అయిన బి.జే.పి జిల్లా అధ్యక్షులు గల్లా సత్యనారాయణ మాట్లాడుతూ, నరేంద్ర మోడీ గ మహిళల కోసం అనేక సంక్షేమ కార్యక్రమాలు చేపట్టారని భారతీయ జనతా పార్టీ మరొకసారి కేంద్రంలో అధికారంలోకి రావాలంటే మీరందరూ కూడా బిజెపికి ఓటు వేయాలని కోరారు ఈ కార్యక్రమ%శీ% ఇంచార్జి జిల్లా ఉపాధ్యక్షరాలు మంద సరస్వతి ఖమ్మం నగర ప్రముఖ వైద్యురాలు డాక్టర్ కావ్య చంద్ పార్లమెంట్ కన్వీనర్ నంబూరి రామలింగేశ్వర రావు డాక్టర్ గోంగూర వెంకటేశ్వరరావు దేవకి వాసుదేవరావు పమ్మి అనిత నీలిమ వేల్పుల సుధాకర్ ,చావా కిరణ్ వీరవెల్లి రాజేష్ అర్బన్ టౌన్ అధ్యక్షులు కుమిలి శ్రీనివాసరావు నర్సింగ్ కవిత, నాగలక్ష్మి తదితరులు పాల్గొన్నారు

# అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యం పట్టివేత



**సింగరేణి సూర్య మేజర్ న్యూస్** సింగరేణి(కారేపల్లి మార్చి 6) మండలంలోని అక్రమంగా తరలిస్తున్న రేషన్ బియ్యాన్ని కారేపల్లి పోలీసులు, రెవిన్యూ అధికారులు బుధవారం పట్టుకున్నారు.సింగరేణి మండలం కొమ్ముగూడెం నుండి 22 క్వింటాళ్ళ బియ్యాన్ని కల్తి బాలకృష్ణ అనే వ్యక్తి తన మహేంద్ర మినీ ట్రక్ వాహనంలో తరలించే ప్రయత్నం చేస్తుండగా సమాచారం అందుకున్న కారేపల్లి ఎస్సై ఎన్.రాజారామ్,ఆర్ఐ జార్జ్ ఆధ్వర్యంలో అధికారులు పట్టుకున్నారు. పట్టుకున్నరేషన్ బియ్యాన్ని కారేపల్లి పోలీస్ స్టేషన్‌కు తరలించి డ్రైవర్‌కే కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.ဝ

# మహాశివరాత్రి సందర్భంగా రెండు జిల్లాల స్థాయి నాటు గొర్రె పొట్టేళ్ల పోటీలు, ట్రాక్టర్ రివర్స్ పోటీలు పందాలు

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో వేంచేసి ఉన్న శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి ఆలయము ప్రాంగణంలో మహాశివరాత్రి సందర్భంగా 10వ తారీకు ఆదివారం ఉదయం 9 గంటలకు రెండు జిల్లాల స్థాయి అనగా ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా స్థాయిలో నాటు గొర్రె పొట్టేళ్ల పోటీలు పందాలు నిర్వహించినట్లు ఆలయ కమిటీ చైర్మన్, ప్రధాన కార్యదర్శి, యన్నం పిచ్చిరెడ్డి, పెద్ద మళ్ళ మోహన్ రావు తెలిపారు. ఈ పోటీల్లో ప్రథమ బహుమతి15,016 రూపాయలు, ద్వితీయ బహుమతి 12,016 రూపాయలు, తృతీయ 10,016 రూపాయలు, చతుర్ధ 8,016 బహుమతి ఇవ్వనున్నట్లు తెలిపారు. అదేవిధంగా 9వ తారీకు రెండు జిల్లాల స్థాయి అనగా ఎన్టీఆర్ జిల్లా ఆంధ్ర రాష్ట్రం, తెలంగాణ రాష్ట్రం ఖమ్మం జిల్లా స్థాయిలో ట్రాక్టర్ రివర్స్ పోటీలు కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈ పోటీలో ప్రథమ బహుమతి 10,016 రూపాయలు, ద్వితీయ బహుమతి 8,016రూపాయలు, తృతీయ బహుమతి, 6,016 రూపాయలు చతుర్ధ బహుమతి 4,016 ఇవ్వనున్నట్లు తెలిపారు. పోటీలో పాల్గొనే వారు ఈనెల 8వ తారీకు సాయంత్రం లోపు 9908438525, 963852487, 9603488095 ఎంట్రీలు కొరకు ఈ ఫోన్ నెంబర్ లను సంప్రదించాలని కమిటీ వారు తెలిపారు.ဝ

# టీచర్స్ కాలనీలో సమస్యలను మున్సిపల్ కమిషనర్ అహ్మద్ షఫీకి తెలియజేస్తున్న ప్రజలు



**ఖమ్మం సూర్య ప్రతినిధి :** టీచర్స్ కాలనీ సుందరయ్య నగర్ నందు మంచినీటి సమస్య అంతర్గత రహదారులు, పారిశుధ్య సమస్య వీధిలైట్లు సమస్యలనుగూర్చి మధిర మున్సిపాలిటీ కమిషనర్ అహ్మద్ షఫీ ఉల్లా గారికి ప్రాతినిధ్యం చేస్తున్న టీచర్స్ కాలనీ సభ్యులు జె శ్రీనివాస్ శర్మ , బండారు నాగరాజు ,వేమిరెడ్డి శివారెడ్డి ,ఎర్రమల వెంకటేశ్వర్ రెడ్డి ,ఎండి రఫీ, దేవరకొండ లక్ష్మణ బాబు, వేమిరెడ్డి నాగిరెడ్డి ,ఎం. వెంకటనారాయణ ,ఎం శ్రీనివాస్, వై కిషోర్ రెడ్డి, కే రమేష్ ,ఏ వినోద రావు ,డి మహేంద్ర కుమార్ తదితరులు పాల్గొన్నారు.

# పచ్చని చెట్ల నరికివేతపై ఏటీడీవో విచారణ



పాఠశాల సమస్యలను వివరించిన గ్రామస్తులు

**సింగరేణి సూర్య మేజర్ న్యూస్ :** సింగరేణి)(కారేపల్లి మార్చి 6) మండల పరిధిలోని రేలకాయలపల్లి అశ్రమపాఠశాల లో నీడనిచ్చె చెట్లను నరికివేసిన ఘటనపై గిరిజన సంక్షేమ శాఖ ఏటిడీవో జహిరుద్దీన్ బుధవారం విచారణ చేశారు.ఆశ్రమ పాఠశాలలో పెద్దపెద్ద చెట్లను నరికి వేసి వాటిని వంట చెరుకుగా వినియోగిస్తున్న విషయాన్ని మీడియాలో కధనాలు రావటంతో స్పందించిన ఆయన రేలకాయలపల్లి ఆశ్రమ పాఠశాలను సందర్శించి వివరాలు సేకరించారు. విద్యార్ధులు,ఉపాధ్యాయులతో మాట్లాడారు. ఏటిడీవో వచ్చిన విషయం తెలుసుకున్న రేలకాయలపల్లి, ఫైల్‌తండా గ్రామస్తులు ఆశ్రమపాఠశాలకు వెళ్లి పాఠశాలలో సమస్యలను వివరించారు. చెట్లను విచక్షణ రహితంగా కొట్టటమే కాకుండా విద్యార్ధులతో కట్టెలను మోయించారని పిర్యాదు చేశారు. పాఠశాల నిర్వాహణ సరిగా లేదని, విద్యార్ధులు నిద్రించే డార్మెట్రీలు అశుభ్రంగా ఉన్నాయని తెలిపారు. పాఠశాలను సక్రమంగా నిర్వహించేలా చర్యలు తీసుకోవాలని కోరారు. చెట్లను నరికి వాటిని వంట చెరుకుగా వినియోగించటంపై అశ్రమ పాఠశాల డిప్యూటీ వార్డెన్ వీరునాయక్ ను విధుల నుండి తొలగించారు.విచారణ అనంతరం బాధ్యులపై చర్యలు ఉంటాయని ఏటీడీవో తెలిపారు.

# మహిళా పోరాటాలకు స్ఫూర్తినిచ్చిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం

**- ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి**




**ఖమ్మం సూర్య ప్రతినిధి :** అఖిల భారత ప్రజాతంత్ర మహిళా సంఘం ఐద్వా సిఐటియు ఖమ్మం జిల్లా కమిటీల ఆధ్వర్యంలో ఘనంగా జరిగిన అంతర్జాతీయ మహిళా దినోత్సవం. ఈ సందర్భంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం సదస్సు జరిగింది. ఈ సదస్సుకు బండి పద్మ పిన్నింటి రమ్య అధ్యక్షత వహించగా ముఖ్య వక్తగా మాచర్ల భారతి ఐద్వా జిల్లా కార్యదర్శి మాచర్ల భారతి మాట్లాడారు ప్రపంచ దేశాల్లో ఆనాడు మహిళల పరిస్థితులు ఎంతో దయనీయంగా ఉన్న పరిస్థితుల్లో మహిళా హక్కులకై ఎనిమిది గంటల పని దినాలకై, ఓటు హక్కుకై, పని ప్రదేశాలలో మౌలిక సదుపాయాలకోసం, కనీస వేతనాల ఆనాడు మహిళా నాయకురాలు క్లారా జెట్ కిన్, రోజా లగ్జం బర్గ్, అలెగ్జాండ్రా కొల్లంతాయ్, కృప స్కయా లాంటి 50 దేశాల కమ్యూనిస్టు నాయకురాళ్లు ఎన్నో త్యాగాలు చేసి సాధించుకున్నటువంటి అంతర్జాతీయ మహిళా దినోత్సవం మార్చి 8. ఈ మార్చి 8 మహిళా హక్కుల సాధన దినోత్సవం గా ప్రపంచ దేశాల్లోని మహిళలు జరుపుకుంటున్నారు . ఇప్పటికీ మహిళలు రెండవ తరగతి పౌరురాలుగా మన దేశంలో ఉన్నది మహిళా సాధికారత అని చెప్తున్నటువంటి ప్రభుత్వాలు మహిళలకి బడ్జెట్లో, నిధులు కేటాయింపుల్లో వివక్ష చూపడం జరుగుతు%శీ%దని ,అలాగే 33% రిజర్వేషన్ కల్పిస్తామని చెప్పి దాన్ని 2026 అమలు చేస్తావని మాయమాటలు చెబుతున్నటువంటి దుర్మార్గ కేంద్ర ప్రభుత్వ విధానాల్ని ఎండగట్టాలని అన్నారు. మణిపూర్ లాంటి ఘటనలు మహిళల పైన హింస అత్యాచారాలు హత్యలు నేపథ్యంగా పరిపాలన కొనసాగుతా ఉందని అన్నారు, మనుధర్మ భావజాలాన్ని ప్రచారం చేస్తున్నటువంటి ప్రభుత్వాల నీడలో మహిళలకు రక్షణ లేదని సోషలిజం సాధించినప్పుడే నిజమైన మహిళా విముక్తి కలుగుతుందని అన్నారు శ్రామిక మహిళలు చాలీచాలని వేతనాలతో గౌరవ వేతనాల పేరుతోనే శ్రమదోపిడికి గురవుతున్నారని శ్రామిక మహిళలకి కనీస వేతనాలు 26 వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు అదేవిధంగా గ్రామాల్లోని పేద మహిళలు ఉపాధి పనుల కోసం వందల మైళ్ళు వలస వెళ్లి పని చేసుకోవాల్సిన దౌర్భాగ్యం పరిస్థితి నేటికి కొనసాగుతుందని ఉపాధి పని చేస్తున్నటువంటి పేదలకు వేతనాలు సరిగా అమలు కాని పరిస్థితి కనీసం రోజుకు 100 రూపాయలు కూడా గిట్టని పరిస్థితిలు ఉన్నాయని, మహిళలకి ఆత్మగౌరవం ,సమాన పనికి సమాన వేతనం, వివక్ష లేని సమాజం రావాలంటే మహిళలందరూ ఐక్యంగా పోరాడితే తప్ప సాధించలేమని అన్నారు. మహిళా దినోత్సవ స్ఫూర్తితో శ్రామిక మహిళలు మధ్యతరగతి పేద మహిళలు ఐక్యంగా మహిళా హక్కుల కోసం పోరాడాలని నినదించారు. ఆనాడు వీర తెలంగాణ సాయుధ పోరాటంలో భూమికోసం పోరాడిన వీరనారి ఐలమ్మ, అతి చిన్న వయసులో తుపాకీ పట్టి వెట్టి చాకిరికి వ్యతిరేకంగా దొర గడీల పాలనకి స్వస్తి పలికే విధంగా పోరాడినటువంటి మల్లు స్వరాజ్యం గారి స్ఫూర్తితోనే మహిళలంతా హక్కులకై పోరాడాలని అన్నారు మహిళా దినోత్సవం అంటే వేడుకలు చేసుకుంటూ ఆడంబరంగా జరుపుకునే వేడుక కాదని మహిళా దినాన్ని హక్కుల సాధన దినంగా హక్కుల పరిరక్షణ దినంగా, హక్కులు కాపాడుకునే విధంగా, కొత్త మహిళా చట్టాలని రూపొందించుకునే విధంగా పోరాట దినంగా అంతర్జాతీయ మహిళా దినోత్సవం మహిళలందరూ జరుపుకోవాలని అన్నారు ఈ ఈ సదస్సులో సిఐటియు జిల్లా కార్యదర్శి కళ్యాణ వెంకటేశ్వరరావు అధ్యక్షులు తుమ్మ విష్ణు, ఐద్వా జిల్లా ఉపాధ్యక్షురాలు మెరుగు రమణ నాగ సులోచన పయ్యావుల ప్రభావతి %టాఔఖీ% రాష్ట్ర ఉపాధ్యక్షురాలు పద్మావతి, ఆశ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కమటీ సభ్యురాలు %జూ%. రమణ, ఐద్వా నాయకులు అమరావతి, కుమారి, రజిత, అజిత, విజయ ,బిబి ,పావని, అరుణ ,రమ తదితరులు పాల్గొన్నారు



# మహాశివరాత్రి సందర్భంగా ముస్తాబైన శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి దేవాలయం

**ఎర్రుపాలెం సూర్య మేజర్ న్యూస్ :-** మండల పరిధిలోని బనిగండ్లపాడు గ్రామంలో మహాశివరాత్రి ఉత్సవాల కు అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి, ప్రధాన కార్యదర్శి పెద్దమళ్ళ మోహన్ రావు పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆలయ కమిటీ చైర్మన్ యన్నం పిచ్చిరెడ్డి మాట్లాడుతూ శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వారి ఆలయ%శీ% ప్రాంగణంలో అంటూ స్థానాలు, అంటూ తెప్పలు నిర్వహించుకునే భక్తులకు కోనేరు తో పాటు, కట్లేరులో కూడా నిర్వహించుకోనేందుకు ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు తెలిపారు.

